పోటాపోటీగా నిరాశనలు కార్యక్రమాలు

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు మండల కమిటీ అధ్యక్షుడు శేఖర్

చెన్నారావుపేట జూలై 24 (వుదయం న్యూస్ ప్రతినిధి)

చెన్నారావుపేట భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ మరియు మండల కమిటీ. మండల అధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ఆదేశాల చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీపై మరియు దేశంపై రాహుల్ గాంధీ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. విదేశీ గడ్డపై భారతదేశ ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని వారు మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను నిరసిస్తూ నినాదాలు చేశారు.

ఈ నిరసన కార్యక్రలో పలువురు బిజెపి జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పర్వతగిరి రిజర్వాయర్‌ను పరిశీలించిన వర్ధన్నపేట శాసనసభ్యులు

రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం

పర్వతగిరి, జూలై 24 (వుదయం ప్రతినిధి): రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన పర్వతగిరి మండల కేంద్రంలోని రిజర్వాయర్‌ను స్థానిక రైతులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం వల్ల ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి కొరత లేకుండా చూసేందుకు సంబంధిత అధికారులతో ఇప్పటికే మాట్లాడామని, వ్యవసాయానికి సరిపడా నీరు అందించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమస్యను త్వరలోనే రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సాగునీటి విడుదలపై ప్రత్యేకంగా చర్చిస్తానని తెలిపారు. ఎల్ఎండి (లోయర్ మానేరు డ్యామ్) ద్వారా నీరు రాగానే, రిజర్వాయర్ నుండి రైతులకు నీటిని విడుదల చేస్తామన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు కేవలం వరి పంటలపైనే ఆధారపడకుండా, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులను కాపాడుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ ఆదేశాలను రైతులు పాటించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు సావిత్రి, జిల్లాఉ పాధ్యక్షులు అనిల్ రావు, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగిలాల్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కుసం రాంచందర్, గ్రామ సర్పంచ్ శంకర్, జమలాపురం సర్పంచ్ జున్ను కనకయ్య, సీనియర్ నాయకులు సునీల్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్, రమేష్, విజేందర్, దేవరాజ్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ నూతన ఈవోగా నీడిగొండ సత్యనారాయణ

కొత్తగూడ జూలై 24(వుదయం ప్రతినిధి):ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గుంజేడు ముసలమ్మ తల్లి దేవాలయ నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో)గా నీడిగొండ సత్యనారాయణ పదవీ బాధ్యతలు స్వీకరించారు.

?బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన ఆలయానికి విచ్చేసి, ముసలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

?నూతనంగా బాధ్యతలు స్వీకరించేందుకు వచ్చిన ఈవో సత్యనారాయణ కి ఆలయ అర్చకులు, సిబ్బంది సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక అర్చనలు నిర్వహించిన అనంతరం, పూజారులు ఆయనకు వేదాశీర్వచనం అందించి శేషవస్త్రాలతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందించారు.?ఈ సందర్భంగా నూతన ఈవో మాట్లాడుతూ...

?భక్తుల సౌకర్యార్థం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు, తాగునీరు, ఇతర ప్రాథమిక వసతులను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు.?ఆలయాభివృద్ధి అమ్మవారి దేవాలయ ప్రాశస్త్యాన్ని కాపాడుతూ, ఆలయ సమగ్ర అభివృద్ధికి పాలకమండలి, అర్చకులు మరియు సిబ్బంది సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోలేం అనంతరావు,ఆలయ అర్చకులు,తోలేం వెంకటేశ్వర్లు, వెంకన్న, నవీన్, రాంబాబు,సిబ్బంది మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు....

నీట్ వైఫల్యానికి కేంద్రం బాధ్యత వహించాలి

. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు డిమాండ్

వర్ధన్నపేట జూలై 24 (వుదయం ప్రతినిధి): నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యార్థులపై లాఠీచార్జీ చేసి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మండిపడ్డారు. శుక్రవారం వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ దేశ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని హెచ్చరించారు.తాను పోలీసు అధికారిగా పనిచేసిన సమయంలో తెలంగాణ ఉద్యమంలో కూడా విద్యార్థులపై లాఠీచార్జీ చేయలేదని, అలాంటిది విద్యార్థులపై బలప్రయోగం చేయడం అత్యంత బాధాకరమని నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సారంగపాణి, ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట సొసైటీ చైర్మన్ రాజేష్ ఖన్నా, ఐనవోలు దేవస్థానం చైర్మన్ ప్రభాకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోశాల వెంకన్న, వట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, మాజీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై కలెక్టర్లతో వీసీలో మాట్లాడిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ములుగు, జూలై 24 (వుదయం ప్రతినిధి) :

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టు పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలు, సమయానికి పంపిణీ చేయడంపై సమీక్షించారు. వీటితో పాటు వర్షాలు, వ్యవసాయ పరిస్థితులు, తాగునీరు, విద్యుత్ మరియు ఇతర మౌలిక వసతులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

?ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.

?ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావులతో పాటు డీఈఓ సిద్ధార్థ రెడ్డి, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, వ్యవసాయాధికారి సురేష్ కుమార్, డీపీఓ వెంకయ్య, అదనపు డీఆర్‌డీఓ రవీందర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, ణవీనూ గోపాల్ రావు, ఛీణజూ రాజు బిక్షపతి, ఇరిగేషన్ అధికారి అప్పలనాయుడు, ణజీఓ ప్రేమలత, =ఔ ణజు సునీత, ఞూణూ శివకృష్ణ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా యుగేందర్ ఏకగ్రీవ ఎన్నిక

చిట్యాల జులై 24(వుదయం ప్రతినిధి):తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిట్యాల మండల అధ్యక్షుడిగా జన్నె యుగేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్ ఆదేశాల మేరకు నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి మండల రవీందర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ పైడిపల్లి రమేష్, జిల్లా నాయకులు పున్నం రవి, కత్తి సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం ఫోరం నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చాటుతూ ఉద్యమకారులను ఏకం చేసే దిశగా నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు నూతన కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా సాద మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కన్నెబోయిన అశోక్, ఉపాధ్యక్షులుగా సంగ రాజేందర్, మర్రి నరేష్, జాలిగపు కృష్ణయ్య, కార్యదర్శులుగా పువ్వాటి హరికృష్ణ, దొడ్డి శంకర్, బయగాని గణపతి, సాదరాజు, గుర్రపు రమేష్, వేముల శ్రీనివాస్, కోశాధికారిగా కంచర్ల కుమారస్వామిని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా జంబుల చంద్రమౌళి, పల్లె శశిధర్ రెడ్డి, గోల్కొండ చక్రపాణి, మోత్కూరు సంతోష్, బుర్ర రవీందర్, కాట్రేవుల రాజయ్య, చెక్క నర్సయ్యలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, చిట్యాల మండలంలోని తెలంగాణ ఉద్యమకారులందరికీ ఉద్యమ అభివందనాలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఉద్యమకారుల హక్కుల సాధన, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ముకిరాల మధువంశీకృష్ణ, కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఆరేపల్లి మల్లయ్య, కట్కూరి నరేందర్, కాట్రేవుల కుమార్, ఇజిగిరి ఆనందం, మ్యాదరి రామచందర్, టేకుమట్ల మండల అధ్యక్షుడు బొడ్డు తిరుపతి, బొట్ల రవి, గురుకుంట్ల కిరణ్, మోత్కూరి సంతోష్, గొర్రె సతీష్, రాయిని శ్రీకాంత్, పెండ్లి యాదిరెడ్డి, మూసాపురి రవీందర్, ఉప్పుల కిరణ్, రాజు నాయక్, కోడెల రాజమల్లు, పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి.

పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్.

విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

సెర్ప్- ఎపియం రాజీరు

పర్వతగిరి జులై 23 (వుదయం ప్రతినిధి): మహిళలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని సోమారం దౌలత్ నగర్, ఏనుగల్లు దూప తండా గ్రామాల్లో ఆయా గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక మహాసభల్లో ఎంపీడీవో శంకర్ నాయక్ ఏపిఎం రాజీరు వేర్వేరు గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇంటింటికి ఇంకుడు గుంత, పంట పంటకు పంట కుంట, ఊరూరా ఊటకుంట అనే నినాదంతో ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని అందువలన ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ చర్యలు చేపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చునని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పాటించాలన్నారు. సెర్ప్-డిఆర్డిఏ ఏపీఎం రాజీర్ మాట్లాడుతూ... మహిళలు ఆర్థిక సామాజిక విషయాల పైన విషయపరిజ్ఞానాన్ని పెంపొందించుకొని సాధికారత సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు సీసీలు గోలి కొమురయ్య శ్యాంనన్, సుధాకర్ పంచాయితీ కార్యదర్శి మమత వివో అధ్యక్షురాలు రజిత స్వప్న సిఆర్పి పంతంగి రజిత వివో ఏ జ్యోతి రాధిక యాకస్వామి స్వప్న ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు వివో కార్యనిర్వహణ కమిటీ సభ్యులు. మహిళా సంఘాల ప్రతినిధులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట ఆస్పత్రిని ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దాలి

- నూతన సూపరింటెండెంట్ డాక్టర్ బి. వీరిన్‌కు ఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి శుభాకాంక్షలు

వర్ధన్నపేట జులై 24 (వుదయం ప్రతినిధి): వర్ధన్నపేట ఏరియా ఆస్పత్రిని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దాలని ఎంజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి కోరారు. నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి. వీరిన్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పసునూరి మురళి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రిపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా వైద్య సేవలు అందించాలని సూచించారు. పేదలు, నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్యం అందించేందుకు వైద్యులు, సిబ్బంది సేవాభావంతో పనిచేయాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు వెంటనే చికిత్స అందేలా 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. ఆస్పత్రిలో అవసరమైన మందులు, వైద్య పరికరాలు, మౌలిక వసతులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగి సంతృప్తిగా తిరిగి వెళ్లేలా వైద్య సేవలు ఉండాలని, ప్రజారోగ్యమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగాలని మురళి పేర్కొన్నారు. ఆస్పత్రి అభివృద్ధి, సేవల విస్తరణలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. నూతన సూపరింటెండెంట్ డాక్టర్ బి. వీరిన్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఆస్పత్రిలో సౌకర్యాల మెరుగుదల, సత్వర వైద్యం, సిబ్బంది సమన్వయంతో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, ఎంజేఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ తో కలిసి పని చేస్తాం

పేదలకు పట్టాలు ఇవ్వండి రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు డిమాండ్

పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

వరంగల్ నగరంలో ఘనంగా ఏబీ బర్ధన్ భవనం ప్రారంభోత్సవం

హనుమకొండ టౌన్, జూలై 24 (వుదయం జిల్లా ప్రతినిధి) : దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం వరంగల్ నగరంలోని మార్కండేయ నగర్ లో నిర్మించిన సిపిఐ కార్యాలయం ఏబీ బర్ధన్ భవనాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని మతోన్మాద శక్తుల నుండి, కార్పొరేట్ అనుకూల పాలకుల నుండి కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు అవినీతి, అసమర్థ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ యువతరం గళం విప్పుతున్నదని, డిల్లీలో నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ రోజుల తరబడి విద్యార్థి, యువకుల ఆందోళనే ఇందుకు నిదర్శనం అని అన్నారు. కేంద్రంలోని అసమర్థ మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాలు కలిసి పోరాడుతాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్న భూములలో పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ మహానగరంలో అనేకమంది భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని వ్యాపారం చేస్తూ చలామనవుతున్నా వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిలువ నీడలేని నిరుపేదలు కిరాయి కట్టలేక ప్రభుత్వ భూములు చెరువులలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తుంటే పేదల ఇండ్లను కూల్చివేయడం సరికాదని వారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు ఇస్తామని చెప్తున్న ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పేదల ఇండ్లను కూల్చడం సరికాదని, తక్షణమే పేదల ఇండ్ల కూల్చివేతను ఆపాలని పేదలు వేసుకున్న ఇళ్లకు ఇంటి పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత తనదేనని, పేదల ఇండ్ల కూల్చివేతను ఆపడం కోసం ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం పదిలంగా ఉంటుందని, ఎరుపుకు మరణం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీ లు ఐక్యంగా ముందుకు సాగుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాయని తతెలిపారు మార్కండేయ నగర్ శాఖ కార్యదర్శి ఎం డి అక్బర్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్.కె బాస్ మియా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి విజయ్ సారధి, కర్రె బిక్షపతి, నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రమేష్, తోట బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు దండు లక్ష్మణ్, పనాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఖానాపూర్, జూలై 24 (వుదయం ప్రతినిధి) : ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి నూతన భవన పునర్నిర్మాణం మరియు మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా ఈ పర్యటన సాగింది.

ఈ తనిఖీ కార్యక్రమంలో ఇన్చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఐ. ప్రకాష్, ఖానాపూర్ మెడికల్ ఆఫీసర్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, పీఆర్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలంతా పరిశీలించిన జిల్లా కలెక్టర్, పాత భవనాన్ని పూర్తిగా తొలగించి దాని స్థానంలో నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

కొత్త భవనం పూర్తయ్యే వరకు ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండటానికి, ఆసుపత్రికి పక్కనే ఖాళీగా ఉన్న బీసీ హాస్టల్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు.

బీసీ హాస్టల్ భవనంలో చిన్నచిన్న మరమ్మతులు, పరిసరాల శుభ్రత పనులు చేపట్టడానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా తయారు చేసి నివేదిక సమర్పించాలని పీఆర్ శాఖ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. అంచనాలు రాగానే మరమ్మతులు పూర్తి చేసి, ఆసుపత్రిని తాత్కాలికంగా అక్కడికి తరలించి నూతన భవన నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు. వరిశీలనలో భాగంగా ఆసుపత్రిలోని వ్యాక్సిన్ స్టోర్ రూమ్, మందుల నిల్వలు, హాజరు రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు ఇన్చార్జ్ డిఎమ్‌హెచ్ఓ డాక్టర్ ఐ. ప్రకాష్, ఖానాపూర్ వైద్యాధికారి డా. జ్యోతి, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఐనవోలు మల్లికార్జున దేవాలయం లో కేటీర్ 50 వ జన్మదిన సందర్భంగా పూజలు నిర్వహించిన..

ఐనవోలు సర్పంచ్ గడ్డం రఘు వంశీ గౌడ్

ఐనవోలు, జూలై 24 (వుదయం ప్రతినిధి):

హనుమకొండ జిల్లా ఐనవోలు దేవాలయంలో స్థానిక సర్పంచ్ గడ్డం రఘు వంశీ గౌడ్ నేతృత్వంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, కేటీర్ జన్మదినోత్సవం సందర్భంగా ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఓరుగల్లు బి ఆర్ ఎస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ కేటీర్ తన 50వ జన్మదినోత్సవం వేళా హంగు ఆర్భాటలకు తావు ఇవ్వకుండా ఢిల్లీ లో ఉద్యమం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా మరియు తెలంగాణ రాష్ట్ర రైతాంగం సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వేడుకలు నిర్వహించకుండా ప్రజాపోరాటం లో పాల్గొనడం అభినందించ దగ్గ విషయం అని అన్నారు, కేటీర్ భవిష్యత్ లో ఈ రాష్ట్రానికి సేవలు అందించేందుకు

ఆయు ఆరోగ్యాలతో జీవించాలని, కెసిఆర్ నాయకత్వం లో బిఆర్ఎస్ పార్టీ ని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కేటీర్ పై మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉండాలి అని అభగవంతుణ్ణి కోరడం జరిగిందని స్థానిక సర్పంచ్ గడ్డం రఘు వంశీ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పొలపల్లి రామ్మూర్తి, అర్షణపల్లి విజయ్ కుమార్ రావు, బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు,భైరపాక ప్రశాంత్, ఐనవోలు మండల నాయకులు అడ్డగూడి సతీష్, తండ వెంకన్న, కొత్తూరి రాజు, చింత అశోక్,పులి సాగర్,చందు తదితరులు పాల్గొన్నారు.

నీట్, సీబీఎస్ఈ పరీక్షల్లో అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి

విద్యార్థులపై పోలీసు చర్యను ఖండిస్తూ దేశా వ్యాప్తంగా విద్యా సంస్థల బంధు విజయవంతం

విద్యార్థుల సమస్యలకు లాఠీచార్జ్ సమాధానం కాదు

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

తొర్రూరు, జులై 24 (వుదయం ప్రతినిధి): బందు మహేందర్ , ఎండి అమీ స్టాలిన్ సంయుక్తంగా మాట్లాడుతూ

ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యను ఖండిస్తూ దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ సందర్భంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో విద్యానంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. అనంతరం తొర్రూర్ బస్టాండ్ దగ్గర హైవే రోడ్డుపై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బందు మహేందర్ , ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి అమీర్ , పిడిఎస్యూ జిల్లా నాయకులు స్టాలిన్ నీట్, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో అవకతవకలు, పేపర్ లీకేజీలపై బాధ్యత వహించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనలకు వారు మద్దతు తెలిపారు. ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఘటనల్లో గాయపడిన విద్యార్థులు, నిరసనకారులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలియజేయడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతి పౌరుడి హక్కు అని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసు బలప్రయోగానికి పాల్పడటం బాధాకరమని విమర్శించారు. యువత భవిష్యత్తును నిర్ణయించే పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం కోరడం నేరం కాదని స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన ఘటనలపై స్వతంత్ర, నిష్పాక్షిక విచారణ జరిపించాలని, అనవసరంగా లేదా మితిమీరిన బలప్రయోగానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న విద్యార్థులు, నిరసనకారుల హక్కులకు భంగం కలగకుండా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రశ్నలకు లాఠీచార్జ్ సమాధానం కాదని, ప్రభుత్వం మౌనం వీడి వారి సందేహాలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థి ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పేరబోయిన కిరణ్ కుమార్, విక్రమ్, నవీను, పవన్ కుమార్, వినయ్,సురేందర్, రాజేష్ ఇతరులు పాల్గొన్నారు

27 ఏళ్లుగా కాగితాలకే పరిమితమైన ఇంటి స్థలాల పట్టాలు!

1999లో రాయపర్తిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పంపిణీ చేసిన పట్టాలపై పరిష్కారం ఎప్పుడో?

రాయపర్తి (వరంగల్), జూలై 24 వుదయం ప్రతినిధి:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1999లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన అనేక మంది పేద కుటుంబాలకు పట్టాలు అందజేశారు. దశాబ్దాలు గడిచినా పలువురు లబ్ధిదారులకు ఆ పట్టాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టాలు చేతిలో ఉన్నప్పటికీ, స్థలాల స్వాధీనం, సరిహద్దుల నిర్ధారణ, రెవెన్యూ రికార్డులలో నమోదు వంటి అంశాలు పూర్తికాకపోవడంతో చాలామంది లబ్ధిదారులు ఇళ్లు నిర్మించలేకపోతున్నామునీ చెబుతున్నారు. కొందరు అధికారులు మారడంతో ఫైళ్లు పెండింగ్‌లో పడ్డాయని, మరికొందరు స్థలాలపై వివాదాలు నెలకొన్నాయని స్థానికులుపేర్కొంటున్నారు."పట్టా ఉంది... స్థలం రైతు వేదిక పక్కన లబ్ధిదారులు అధికారులను నిలదీస్తున్నారు. పేదలకు ఇచ్చిన హామీలు అమలుకాకపోవడం వల్ల సొంతింటి కల ఇవ్వటికీ నెరవేరలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం ప్రత్యేక సర్వే నిర్వహించి, పట్టాదారుల జాబితాను పరిశీలించి, అర్హులైన ప్రతి కుటుంబానికి తమ ఇంటి స్థలాన్ని అప్పగించాలని కోరుతున్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, భూ రికార్డులను సరిచేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ అంశంపై అధికారులను వివరణ కోరగా, సంబంధిత రికార్డులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారుల సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బీసీ హాస్టల్ లోకి మార్చి ప్రజలకు సేవలు అందించాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

ఖానాపురం, జులై 24 (వుదయం ప్రతినిధి):శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రిలోని మెడిసిన్ ను ఆసుపత్రికి క్షుణంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం పక్కనే నిరుపయోగంగా ఉన్న బీసీ హాస్టల్ ను కలెక్టర్ సందర్శించి చిన్న చిన్న మరమతులను చేసి వెంటనే ఆరోగ్య కేంద్రంను బీసీ హాస్టల్ లోకి మార్చి ప్రజలకు సేవలు అందించాలని వైద్య సిబ్బందికి కలెక్టర్ సూచించారు.

బీసీ హాస్టల్ లోకి ఆరోగ్య కేంద్రంను మార్చిన అనంతరం సంబంధిత శాఖ అధికారులు ఆసుపత్రిని డిస్మిటల్ చేసి నూతన భవనానికి అంచనాలు తయారు చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఐ ప్రకాష్, తాహసిల్దార్ నంగునూరి రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, సంబంధిత శాఖ అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడమే పిఆర్టియు యూనియన్ లక్ష్యం.

పిఆర్టియు యూనియన్ సభ్యత్వ నమోదు.

పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు ఆర్ రవీందర్ రెడ్డి.

ఖానాపురం, జులై 24 (వుదయం ప్రతినిధి):

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్టియు యూనియన్ ముందు వరుసలో ఉంటుందని పిఆర్టియు యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆర్ రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులకు తెలిపారు. మండలంలోని అశోక్ నగర్ హై స్కూల్ లోని ఉపాధ్యాయులకు పిఆర్టియు యూనియన్ సభ్యతను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులను గౌరవించే సంఘం పిఆర్టియు సంఘం అని తెలుపుతూ ఉపాధ్యాయులకు అండగా ఉండేది పిఆర్టియు సంగమేనని ఉపాధ్యాయులకు తెలిపారు, అలాగే ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలను డీఏలను ప్రభుత్వంతో కొట్లాడి ఇప్పించే బాధ్యత పిఆర్టియు సంఘం దేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పీ భాస్కర్, ప్రధాన కార్యదర్శి భిక్షపతి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జెతూరామ్, జిల్లా మండల బాధ్యులు పెద్ది రాజు, బి లాలు, బి విజయలక్ష్మి, బి.రమేష్, పీ రాజు, డి వీరన్న, జె బద్రు, భూక్య వీరన్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముకునూర్ గ్రామంలో వైద్య శిబిరం

భూపాలపల్లి జులై 24(వుదయం విలేకరి)అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పలిమెల మండలంలోని ముకునూర్ గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని అంబటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 5 ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రాలలోని గ్రామాలలో డ్రై డే ఫ్రైడే అనగా పొడి దినం ను నిర్వహించారు మారుమూల ప్రాంతమైన ముకునూర్ గ్రామంలో అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రత్యేకంగా హాజరై మెడికల్ క్యాంపు నిర్వహించి, జ్వరపిడితులకు రక్త నమూనాలు సేకరించి మలేరియా మరియు డెంగ్యూ కు సంబందించిన పరీక్షలు నిర్వహించారు అనారోగ్యంతో బాధపడేవారికీ తగిన ఉచిత మందులను పంపిణి చేశారు అదేక్రమంలో ముకునూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అనూష అధ్యక్షతన పంచాయతి సిబ్బంది మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఏకమై ముకునూర్ గ్రామములోని ఇంటింటికి తిరిగి ఇండ్లలో డ్రమ్ములు, గోలాలు, కుండలు, డబ్బాలు, ఇంటి పరసరాలలో ఉన్న ఖాళీ డబ్బాలు, సీసాలు, కూలర్లు, పగిలిన డబ్బాలు, నీటి నిల్వలను గుర్తించి పారబోయించడం జరిగింది, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, సోనాజీ, నత్య నారాయణ, వుష్ప, లావణ్య, శ్రీలత,సౌందర్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం సిగ్గుచేటు.

ఎమ్మెల్యే దొంతి ఆదేశాల మేరకు రాస్తారోకో ధర్నా నిరసన.

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని.

ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.

ఖానాపురం, జూలై 24 (వుదయం ప్రతినిధి):నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీకి కేంద్ర విద్యా శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ధర్నా చేస్తుండగా అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని తెలిపారు.ఈ

?కార్యక్రమంలో సొసైటీ చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ ఆత్మ చైర్మన్ యడ్ల బిక్షంరెడ్డి, సర్పంచులు జాడి అచ్చితం, జాటోత్ వినోద్ కుమార్, నాయకులు అరె సంపత్ కుమార్, ఎస్ కే కమాలుద్దీన్, తాళ్లపల్లి నవీన్, నునవత్ మోహన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీక్ బాధ్యులను కఠినంగా శిక్షించాలి.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సైనిక్ స్కూల్ విద్యార్థులకు అవగాహన.

ఖానాపురం జూలై 24 (వుదయం ప్రతినిధి):

నీట్ పేపర్ లీక్ బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలను బంద్ చేయించి నిరసన వ్యక్తం చేసినట్లు ఎస్ఎఫ్ఐ గ్రామ బాధ్యుడు పిండి ఉమేష్ చేశారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామ శివారులోని సైనిక్ స్కూల్‌లోని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, విద్యార్థి సంఘాలు శాంతియుతంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంపై పోలీసులు బలప్రయోగం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును అణచివేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివరాత్రి అనిల్, మొక్క వినోద్, ముఖేష్, జగన్, ప్రశాంత్ బొంతల, పిడుగు విజయ్, హేమంత్ మన్నూరి, రామ్ చరణ్, దేశబోయిన పవన్, రాసాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సుందరీకరణకు రూ.15 వేల విరాళం

రాయపర్తి జూలై 24(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల సుందరీకరణతో పాటు కృత్యాధార బోధనను ప్రోత్సహించేందుకు మండల సీనియర్ సిటిజన్స్ కమిటీ రూ. 15 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రావుల భాస్కరరావు, ఉప్పు రామ్మూర్తి, ఆకుల నరోత్తమరావు, ఆకుల నరేందర్‌రావు, తోకుకు నరసింహారావు తదితరులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి నగదును అందజేశారు. ఈ విరాళాన్ని పాఠశాల అభివృద్ధి, సుందరీకరణ పనులు మరియు కృత్యాధార బోధనకు అవసరమైన విద్యా సామగ్రి కొనుగోలుకు వినియోగించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
జూలై 24 (వుదయం ప్రతినిధి)

సింగరేణి కొత్తగూడెం ప్రాంత ప్రధాన అధికారిని ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం నిర్మాణ కమిటీ సభ్యులు కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు సమర్పించిన వినతిలో పీవీకే-5 గనికి వెళ్లే మార్గంలో ఆర్‌సీహెచ్‌పీ జంక్షన్ వంతెన నుంచి పీవీకే పేలుడు పదార్థాల నిల్వ కేంద్రం వరకు విద్యుత్ దీపాల ఏర్పాటు చేయాలని, ప్రమాద నివారణ కోసం ప్రతిఫలించే హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రాంత పనిముట్ల కేంద్రంలో ఎత్తిపోతల యంత్రాలు, సరుకు ఎత్తే యంత్రాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పర్యవేక్షకులు, విద్యుత్ కార్మికులు, యంత్ర మరమ్మతు కార్మికుల సంఖ్యను పెంచాలని, నిల్వ విభాగంలో సహాయ కార్యదర్శిని నియమించాలని విజ్ఞప్తి చేశారు.జీవీటీసీలో తాగునీరు, శుద్ధి చేసిన తాగునీటి కేంద్రం, మహిళలు, పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అనివార్య కారణాలతో 72 మంది ఉద్యోగుల నుంచి వసూలు చేస్తున్న శిక్షాత్మక అద్దె కోతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రాంత ప్రధాన కార్యాలయంలో ఉద్యోగుల కోసం భోజనశాల ఏర్పాటు చేయాలని, రామవరం వైద్యశాలలో వైద్యుడిని నియమించాలని కోరారు. ఆర్‌సీహెచ్‌పీలో పర్యవేక్షకులు, విద్యుత్ కార్మికులు, యంత్ర మరమ్మతు కార్మికులను వెంటనే నియమించడంతో పాటు రహదారులపై నీరు చల్లే చర్యలు చేపట్టి, ఉద్యోగులు, దినసరి కార్మికులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఆర్‌సీహెచ్‌పీ తనిఖీ కేంద్రంలో నూతన భవనం నిర్మించి శీతలీకరణ సౌకర్యం కల్పించాలని, కొత్త పనిముట్ల కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అదనపు భద్రతా సిబ్బందిని నియమించాలని కోరారు.రుద్రంపూర్, గౌతంపూర్, రామవరం, త్రీ ఇంక్లైన్ కాలనీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయడంతో పాటు దోమల నివారణకు పొగమందు పిచికారీ చేపట్టాలని సూచించారు. అలాగే మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల కోసం తవ్విన రహదారులను వెంటనే మరమ్మతు చేయాలని, గుంతల కారణంగా ఉద్యోగులు ప్రమాదాలకు గురవుతున్నారని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ నాయకుడు ఎండీ రజాక్‌తో పాటు నాగార్జున, రాజశేఖర్, సంబంధిత అధికారులు, వ్యక్తిగత విభాగ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రాంత ప్రధాన అధికారి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

సూర్యాపేట,

ప్రతినిధిరాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను అవకాశంగా మలుచుకొని రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు విస్తృతంగా మళ్లించాలని, అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలను నిర్ణీత గడువులో నాణ్యతతో అందించేలా జిల్లా యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, సెర్ప్ సీఈవో దివ్య, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్‌తో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.పంటల వైవిధ్యీకరణే అజెండాఈ సందర్భంగా సిఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, "ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి పంటల వైవిధ్యీకరణ అత్యంత ముఖ్యమైన అజెండా" అన్నారు.గత ఏడాది ఇదే తేదీ నాటికి రాష్ట్రంలో సుమారు 52 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగగా, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 14 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి విత్తనం పూర్తైందని తెలిపారు.రాష్ట్రంలో మొత్తం 1.39 కోట్ల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా ఇప్పటివరకు సగం విస్తీర్ణంలో మాత్రమే సాగు పూర్తైందని, మిగిలిన భూముల్లో సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు."సంక్షోభ పరిస్థితులను అవకాశంగా మలుచుకుని భూములను బీడుగా పడిలిపెట్టకుండా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలి" అని సూచించారు.జూలై 2729 విత్తన మేళాలుజూలై 27 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించే ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. కంది, పెసర, మినుములు, అలసందలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పంటలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటివరకు వరి సాగు జరగని సుమారు 38 లక్షల ఎకరాల్లో అధిక భాగాన్ని ప్రత్యామ్నాయ పంటల కిందకు తీసుకురావాలని, భూగర్భ జలాలు తగ్గుతున్నందున బోరు నీటిపై ఆధారపడిన వరి సాగును ప్రోత్సహించాలని ఆదేశించారు.ఆగస్టు 30 నాటికి యూనిఫాంలుగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందేలా పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని సిఎస్ సూచించారు."పాఠశాల యూనిఫాంల సరఫరా ప్రభుత్వానికి అత్యంత ప్రాథమిక బాధ్యత. నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండరాదు" అని స్పష్టం చేశారు.వస్త్రాల సరఫరా, కటింగ్, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టు పనులు, యూనిఫాంల నాణ్యత తదితర ప్రతి దశను జిల్లా, మండల స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇతర అధికారుల సూచనలుదాన కిశోర్ మాట్లాడుతూ యూనిఫాంల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, డి ఆర్ డి ఎ పిడి లు కుట్టు పనులను ప్రతిరోజూ పర్యవేక్షించాలని అన్నారు.సురేంద్ర మోహన్ మాట్లాడుతూ 40 శాతం వర్షపాత లోటు నమోదైందని, భూగర్భ జలాలు తగ్గాయని తెలిపారు. జూలై 2729 విత్తన మేళాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ 26 వేల మంది మహిళా టైలర్లకు వెంటనే పనులు కేటాయించాలని, యూనిఫాంల నాణ్యతపై సీఎం స్వయంగా వాట్సాప్ లింక్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారని తెలిపారు. కలెక్టర్ సమీక్షవీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన గడువులోగా యూనిఫాంల కుట్టు పనులను పూర్తిచేయాలని, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి ఆర్ డి ఓ సన్యాసయ్య, జెడ్పి సీఈవో శిరీష, డి ఎ వో శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, డిపిఓ యాదగిరి, డిఎంహెచ్వో వెంకటరమణ, డీఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల కన్నా అన్నదానమే మిన్న

- పుట్టినరోజున అన్నదానం నిర్వహించిన కౌన్సిలర్ సాయికిరణ్

సూర్యాపేట, జూలై 24

"అన్నిదానాల కంటే అన్నదానమే గొప్పది" అని 14వ వార్డు కౌన్సిలర్ గాలి సాయికిరణ్ అన్నారు.శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ కింద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవతో సంతోషంఈ సందర్భంగా కౌన్సిలర్ సాయికిరణ్ మాట్లాడుతూ, "సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. కేకులు కోయడం, పార్టీలు చేసుకోవడంకంటేఆకలితో ఉన్నవారికి కడుపు నింపడం గొప్ప పుణ్యకార్యం" అని పేర్కొన్నారు."పుట్టినరోజు అంటే కేవలం వేడుక కాదు. సమాజానికి ఏదైనా మంచి చేయాలనే సంకల్పం ఉండాలి. అందుకే ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాను" అని అన్నారు. అందరూ సేవ చేయాలిఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. "మనం సంపాదించేది, పుట్టినరోజు జరుపుకునేది సమాజం కోసమే. పేదలకు, ఆకలితో ఉన్నవారికి సహాయం చేయడమే అసలైన మానవత్వం" అని సూచించారు. ఫ్లైఓవర్ కింద ఉన్న కూలీలు, బాటసారులు, నిరాశ్రయులు ఈ అన్నదానాన్ని సద్వినియోగం చే సు కు న్నా రు . పా ల్గొ న్న వా రు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కౌన్సిలర్ సాయికిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.స్థానికులు కూడా కౌన్సిలర్ చొరవను అభినందించారు.

నల్గొండ రామగిరి ఐఎన్‌టీయూసీ మహిళా కార్యవర్గ సభ్యురాలుగా

- రామగిరి కవిత నియామకం
- నల్గొండ జిల్లా ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షురాలు గోలి శ్రావణి రెడ్డి

నల్గొండ జిల్లా
వుదయం వార్త ప్రతినిధి జూలై 24

నల్గొండ పట్టణ ప్రాంతంలో రామగిరి కి చెందిన రామగిరి కవితను ఐఎన్‌టీయూసీ కాంగ్రెస్ మహిళా విభాగం నియమించారు. ఈ మేరకు శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షురాలు గోలి శ్రావణి రెడ్డి నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారుఈ సందర్భంగా శ్రావణి రెడ్డి గారు మాట్లాడుతూ, ఐఎన్‌టీయూసీ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంతో పాటు కార్మికులు, మహిళల సంక్షేమం కోసం కృషి చేయాలని కార్యవర్గ సభ్యురాలు రామగిరి కవితకు సూచించారు రామగిరి కవిత మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ సంజీవరెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ శ్యామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం, డీసీసీఅధ్యక్షుడుపున్నకైలాస్,నాయకుడు అమ్మంటి సోమన్న, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి , నార్కెట్‌పల్లి అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి అందరికీ ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారుగ్రామంలోని కార్మికులు, మహిళలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని రామగిరి కవిత పేర్కొన్నారు

ఆలేరు పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహింపు

యాదాద్రి భువనగిరి.యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడం, నేరాలను అరికట్టడం, ప్రజలకు భద్రత కల్పించడం లక్ష్యంగా ఆలేరు పట్టణంలో భారీ స్థాయిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని యాదాద్రి డివిజన్ డీఎస్పీ శ్రీ పి. శ్రీనివాస్ నాయుడు మరియు ఆలేరు టౌన్ సీఐ శ్రీ యలాద్రి పర్యవేక్షించగా, 5 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, 15 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్మ్డ్ రిజర్వ్ (AR) సిబ్బంది, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (SOT), టెక్నికల్ విభాగాల సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా:పట్టణాన్ని ఇన్నర్, ఔటర్ కార్డన్ బృందాలుగా విభజించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో నాకాబందీలు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపట్టారు.ఇంటింటి తనిఖీలు, వ్యక్తుల ధృవీకరణ కార్యక్రమాలు నిర్వహించారు.2 మంది రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి ప్రవర్తన, కార్యకలాపాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు.10 మంది అ ను మా నా స్ప ద / గు ర్తు తె లి య ని వ్యక్తులను గుర్తించి, వారి వివరాలను POLPLAN/POPULAN డిజిటల్ వెరిఫికేషన్ పరికరాల ద్వారా ధృవీకరించారు.తనిఖీల సందర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకున్నవి:50 లీటర్ల అక్రమ మద్యంచెల్లుబాటు అయ్యే పత్రాలు లేని 8 ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు31 ద్విచక్ర వాహనాలు2 నాలుగు చక్రాల వాహనాలు3 మూడు చక్రాల వాహనాలు (సరైన పత్రాలు లేకపోవడంతో ధృవీకరణ కోసం స్వాధీనం చేసుకున్నారు.) ఈ సందర్భంగా డీఎస్పీ పి.శ్రీనివాస్ నాయుడు గారు మాట్లాడుతూ,జిల్లాలో నేరాల నియంత్రణ, సంఘవ్యతిరేక శక్తులపై నిరంతర నిఘా, ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడానికి ఇలాంటి ఆకస్మిక కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు, జిల్లావ్యాప్తంగా కొనసాగుతాయని తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100/112కు వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టుల సమస్యలపై 27న "ఛలో పార్లమెంట్"

ఖమ్మం,
వుదయం బ్యూరోజూలై 24

కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా నాయకులు వెల్లడించారు. శుక్రవారం ఖమ్మం లోగల ప్రెస్ క్లబ్ లోవాల్ పోస్టర్ ఆవిష్కరణ ఫెడరేషన్ అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్‌లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ,ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్ధత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ, దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని, అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో మాక్ ఎలక్షన్స్ నిర్వహణ

ఖమ్మం
వుదయం బ్యూరో24

శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో విద్యార్థులకు ప్రజాస్వామ్య ఎన్నికల విధానంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మాక్ ఎలక్షన్స్ విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయడం, ఎన్నికల ప్రచారం నిర్వహించడం, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నీరజ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పౌరసత్వం, నిర్ణయాత్మక నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపాల్ నీరజ, హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, డీన్ సరిత, ప్రైమరీ ఇన్‌చార్జ్ కళ్యాణి, పీ.ఈ.టీ. మమత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పక్కాగా ఓటరు జాబితా: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*సూర్యాపేట,
జులై 25 :వుదయం ప్రతినిధి*

జిల్లాలో ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియ శరవేగంగా సాగుతోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సర్ ద్వారా పారదర్శకమైన, తప్పులేని ఓటరు జాబితాను రూపొందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా, డిజిటలైజేషన్ పురోగతిపై ఆయన శుక్రవారం పత్రిక ప్రకటనలో పలు అంశాలను వెల్లడించారు.92.69 శాతం డిజిటలైజేషన్ పూర్తిజిల్లా వ్యాప్తంగా సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాలను ఆన్‌లైన్ చేసే డిజిటలైజేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని కలెక్టర్ వివరించారు.జిల్లాలో మొత్తం 10,08,252 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 9,34,581 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. అంటే దాదాపు 92.69 శాతం పని పూర్తయినట్లే.మిగిలిన 73,671 మంది ఓటర్ల డేటాను కూడా త్వరలోనే సిస్టమ్‌లో అప్‌లోడ్ చేస్తామని వెల్లడించారు.బీఎల్వోల క్షేత్ర స్థాయి పర్యటనక్షేత్రస్థాయిలో బి ఎల్ ఓ లు ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరి వివరాలు సరిగ్గా ఉండేలా చూసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 1,205 పోలింగ్ కేంద్రాలకు గానూ, ప్రతి BLO తమ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సరిచూస్తున్నారు.కొత్త ఓటర్ల నమోదుతో పాటు:చనిపోయిన వారి పేర్ల తొలగింపుశాశ్వతంగా ఇళ్లు మారిన వారి వివరాల సవరణ ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉన్నవారి గుర్తింపువంటి పనులు ఎప్పటికప్పుడు చేస్తున్నారని వివరించారు.అర్హులైనప్రతి ఒక్కరికీఓటు హక్కు18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు."డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా ఓటరు కార్డుల్లో తప్పులు దొర్లకుండా, డూప్లికేట్ ఓట్లకు తావులేకుండా జాగ్రత్తలు ఉపయోగించుకుని ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.జిల్లా గణాంకాలు*వివరాలు* *సంఖ్య*మొత్తం ఓటర్లు 10,08,252డిజిటలైజేషన్ అయిన వారు 9,34,581ఇంకా కావాల్సిన వారు3,671డిజిటలైజేషన్ శాం 92.69%బీఎల్వోలు / పోలింగ్ బూతులు1,205"పక్కాగా, పారదర్శకంగా, లోపాలు లేని ఓటరు జాబితాను రూపొందించడమే మా ప్రధాన లక్ష్యం" అని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు.

ఆలేరు పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహింపు

యాదాద్రి భువనగిరి జిల్లా .24 జూలై 2026.యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడం, నేరాలను అరికట్టడం, ప్రజలకు భద్రత కల్పించడం లక్ష్యంగా ఆలేరు పట్టణంలో భారీ స్థాయిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని యాదాద్రి డివిజన్ డీఎస్పీ శ్రీ పి. శ్రీనివాస్ నాయుడు మరియు ఆలేరు టౌన్ సీఐ శ్రీ యలాద్రి పర్యవేక్షించగా, 5 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, 15 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్మ్డ్ రిజర్వ్ (AR) సిబ్బంది, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (SOT), టెక్నికల్ విభాగాల సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా:పట్టణాన్ని ఇన్నర్, ఔటర్ కార్డన్ బృందాలుగా విభజించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో నాకాబందీలు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపట్టారు.ఇంటింటి తనిఖీలు, వ్యక్తుల ధృవీకరణ కార్యక్రమాలు నిర్వహించారు.2 మంది రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి ప్రవర్తన, కార్యకలాపాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు.10 మంది అ ను మా నా స్ప ద / గు ర్తు తె లి య ని వ్యక్తులను గుర్తించి, వారి వివరాలను POLPLAN/POPULAN డిజిటల్ వెరిఫికేషన్ పరికరాల ద్వారా ధృవీకరించారు.తనిఖీల సందర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకున్నవి:50 లీటర్ల అక్రమ మద్యంచెల్లుబాటు అయ్యే పత్రాలు లేని 8 ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు31 ద్విచక్ర వాహనాలు2 నాలుగు చక్రాల వాహనాలు3 మూడు చక్రాల వాహనాలు (సరైన పత్రాలు లేకపోవడంతో ధృవీకరణ కోసం స్వాధీనం చేసుకున్నారు.) ఈ సందర్భంగా డీఎస్పీ పి.శ్రీనివాస్ నాయుడు గారు మాట్లాడుతూ,జిల్లాలో నేరాల నియంత్రణ, సంఘవ్యతిరేక శక్తులపై నిరంతర నిఘా, ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడానికి ఇలాంటి ఆకస్మిక కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు, జిల్లావ్యాప్తంగా కొనసాగుతాయని తెలిపారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100/112కు వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో మాక్ ఎలక్షన్స్ నిర్వహణ

ఖమ్మం: శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో విద్యార్థులకు ప్రజాస్వామ్య ఎన్నికల విధానంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మాక్ ఎలక్షన్స్ విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేయడం, ఎన్నికల ప్రచారం నిర్వహించడం, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నీరజ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పౌరసత్వం, నిర్ణయాత్మక నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపాల్ నీరజ, హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, డీన్ సరిత, ప్రైమరీ ఇన్‌చార్జ్ కళ్యాణి, పీ.ఈ.టీ. మమత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జాతీయ రహదారిపై రాత్రి గస్తీ ముమ్మరం

- డీఎస్పీ ప్రసన్న కుమార్ కఠిన ఆదేశాలు

సూర్యాపేట,
జులై 24 : వుదయం ప్రతినిధి

జాతీయ రహదారి ఎన్ హెచ్65 పై ప్రమాదాల నివారణకు, రాత్రి వేళల్లో భద్రతను మరింత బలోపేతం చేయడానికి సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ శుక్రవారం కీలక చర్యలు తీసుకున్నారు.బ్లాక్ స్పాట్ పరిశీలనతో ప్రారంభండిఎస్పీ ముందుగా సూర్యాపేట ఎఫ్ సి ఐ గోదాం జంక్షన్ వద్ద ఉన్న బ్లాక్ స్పాట్ ను స్వయంగా పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ట్రాఫిక్ తీరు, ప్రమాదాలకు గల కారణాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు.అనంతరం డీఎస్పీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ట్రాఫిక్ ఎస్సై యాదవెందర్, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది మరియు సూర్యాపేట టౌన్ పోలీసులు పాల్గొన్నారు.రాత్రి గస్తీ ముమ్మరం చలాన్లు తప్పవుఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, "హైవేలపై రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత తీవ్రతరం చేయాలి. ప్రజల ప్రాణాలు కాపాడటమే మా ప్రథమ కర్తవ్యం" అని ఆదేశించారు."వాహనదారులు తమ వాహనాలను రహదారి పక్కన, రోడ్డు మార్జిన్లలో నిలపడం వల్ల పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలా అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు.రోడ్డు పక్కన వాహనాలు నిలిపిన వెంటనే చలాన్లు విధించేందుకు ఒక ప్రత్యేక వాట్సాప్/కమ్యూనికేషన్ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.24 గంటల్లో గుంతలు పూడ్చాలిసమావేశం అనంతరం డీఎస్పీ సూర్యాపేట హైవే పరిధిలోని పలు ప్రమాదకర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన కొన్ని గుంతలను ఆయన గుర్తించారు. వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఆ గుంతలను 24 గంటల్లోపే పూడ్చివేసి సమస్యను పరిష్కరించాలని జాతీయ రహదారి అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు."చిన్న గుంత కూడా పెద్ద ప్రమాదానికి కారణం అవుతుంది. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు" అని డీఎస్పీ హెచ్చరించారు.ప్రజా భద్రతకే ప్రాధాన్యతడీఎస్పీ ప్రసన్న కుమార్ తీసుకుంటున్న ఈ చర్యలతో ఎన్ హెచ్65 పై రాత్రి ప్రయాణాలు సురక్షితం అవుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణే లక్ష్యంగా ఆయన తీసుకుంటున్న చొరవ అభినందనీయమని పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట టౌన్ పోలీస్ సిబ్బంది, హైవే అథారిటీ ప్రతినిధులు మరియు హైవే పెట్రోలింగ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..

.ఖమ్మం
జులై 24 (వుదయం ప్రతి నిధి)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని కిరాణా మర్చంట్స్ కళ్యాణ మండపంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని పరిశీలించి రక్తదాతలను అభినందించారు.రక్తదాన శిబిరానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేటీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శిబిరంలో దాదాపు 200 మందికి పైగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. తలసేమియా బాధితులతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమయ్యే ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా ఈ రక్తాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌కు పంపిస్తున్నామని తెలిపారు. గతంలో కూడా వెయ్యి మందికి పైగా పాల్గొన్న భారీ రక్తదాన శిబిరాలను నిర్వహించామని గుర్తు చేశారు. ముఖ్య నాయకుల జన్మదినాలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా సమాజానికి ఉపయోగపడటంతో పాటు ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు.అలాగే ఢిల్లీలో నీట్ విద్యార్థులు గత 20 రోజులుగా నిర్వహిస్తున్న దీక్షపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఇంతకాలంగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా, ఇప్పుడు రాహుల్ గాంధీ అక్కడికి వెళ్లి రాజకీయ డ్రామా చేయడం విడ్డూరంగా ఉందని సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. చివరగా రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ దొడ్డ వెంకట కృష్ణారెడ్డి చాంద్ పాషా కొత్తూరు ఉమామహేశ్వరరావు దొడ్డ శంకర్రావు ఎండి రఫీ మీర్జా జాన్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

క్షణంలో విలయం.. బూడిదైన బతుకు!

• రక్కసిలా విరుచుకుపడ్డ విద్యుత్ అగ్నికీలలు.. సర్వస్వం దహనం!
• నిప్పుల కుంపటిగా మారిన ఆశల గూడు.. కట్టుబట్టలతో వీధి పాలైన పేద కుటుంబం
• దాసరిపల్లెలో ఘోర ప్రమాదం.. రూ.3 లక్షల ఆస్తి బూడిద.. బోరుమంటున్న బాధితులు

మల్దకల్,
జులై 24 (వుదయం బ్యూరో)

విధాత రాసిన విధిరాతో.. విద్యుత్ శాఖ చేసిన నిర్లక్ష్యమో గానీ, ఓ పేద కుటుంబపు జీవితం క్షణాల్లో నల్లటి బొగ్గుగా మారిపోయింది! చెమటోడ్చి, కడుపు కట్టుకుని కూడబెట్టుకున్న ప్రతి పైసా, కట్టుకున్న ఇల్లు కంటి ముందే దహనమైపోతుంటే.. ఆ కంటిపాపల నిండా కన్నీరే మిగిలింది. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం దాసరిపల్లె గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్న ఈ అగ్ని ప్రమాదం స్థానికుల గుండెలను పిండేసింది. రాక్షసంగా విరుచుకుపడ్డ మంటలు! గ్రామానికి చెందిన నిరుపేద పూజారి రంగస్వామి నివసిస్తున్న గుడిసెలో అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించింది. ఊహించని రీతిలో విద్యుత్ రక్కసి ఎగిసిపడటంతో క్షణాల వ్యవధిలోనే నిప్పుల తుఫాను చెలరేగింది. మంటల తీవ్రతకు ఎండు గుడిసె భగభగ మండిపోయింది. ఇరుగుపొరుగు వారు ప్రాణాలు తెగించి ఆర్పే ప్రయత్నం చేసినా.. నిప్పుల రాక్షసి ఏమాత్రం కనికరం చూపలేదు. ఇంట్లో ఉన్న ధాన్యం, బట్టలు, నిత్యావసరాలు, విలువైన గృహోపకరణాలతో పాటు ఆ కుటుంబం దాచుకున్న పైసా పైసా బూడిద కుప్పగా మారిపోయింది. కంటిముందే సర్వస్వం కాలిపోతుంటే, ఏమీ చేయలేక బాధితులు పెట్టిన కేకలు, ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 3 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు.ఒక్క క్షణం..ఒక్కటంటే ఒక్క క్షణంలో మా బతుకు వీధిపాలు అయిపోయింది! తినడానికి తిండి లేదు, కట్టుకోవడానికి మరో జత బట్ట లేదు.. ఇప్పుడు మేం ఎక్కడికి పోవాలి సామీ?" అంటూ బాధిత కుటుంబ సభ్యులు రోదించిన తీరు ప్రతీ ఒక్కరినీ కలచివేసింది. ప్రభుత్వం కళ్లు తెరవాలి.. తక్షణమే ఆదుకోవాలి! సమాచారం అందుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ వెంకటేష్, జీపీఓ రంగన్న, మాజీ సర్పంచ్ భరత్ రెడ్డితో పాటు గ్రామస్థులంతా సంఘటనా స్థలానికి పరుగులు తీశారు. బాధితులకు ధైర్యం చెప్తూనే, ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుబట్టలతో రోడ్డున పడి, జీవనాధారం కోల్పోయిన ఈ దురదృష్టకర కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే స్పందించి, రూ.3 లక్షల నష్టపరిహారంతో పాటు పక్కా ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గ్రామస్థులు, నాయకులు సవాల్‌గా డిమాండ్ చేస్తున్నారు.

సూర్యాపేటలో "రాయల్ డిజిటల్ ఎక్స్‌రే సెంటర్" ప్రారంభం



- రమేష్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, నివేదిత లక్షాది, గున గంటి హేమా సతీష్ సంయుక్త ప్రారంభం

సూర్యాపేట

పట్టణ ప్రజలకు అత్యాధునిక పరికరాలతో కూడిన వైద్య సేవలు మరింత చేరువయ్యాయి. సూర్యాపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన "రాయల్ డిజిటల్ ఎక్స్‌రే సెంటర్" ను శుక్రవారం ప్రముఖులు సంయుక్తంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి సెంటర్ ను ప్రారంభించారు.నేతల ప్రశంసలుఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, "ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన డయాగ్నస్టిక్ సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయం" అని అన్నారు."సూర్యాపేట జిల్లా కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇలాంటి ఆధునిక వైద్య సదుపాయాలు మరిన్ని రావాల్సిన అవసరం ఉంది. ఈ అవకాశాన్ని సూర్యాపేట పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. వైద్య రంగంలో సకాలంలో వ్యాధి నిర్ధారణ జరిగితేనే సకాలంలో చికిత్స అందించగలమని, అందుకోసం ఇలాంటి డిజిటల్ ఎక్స్‌రే సెంటర్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.సేవా దృక్పథంతో సేవలురాయల్ డిజిటల్ ఎక్స్‌రే సెంటర్ నిర్వాహకులు కడియం సుధాకర్, గణేష్ మాట్లాడుతూ, నాణ్యతతో కూడిన సేవలను అందుబాటు ధరల్లో అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. డిజిటల్ ఎక్స్‌రే ద్వారా రిపోర్టులు వేగంగా వస్తాయని, రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, స్థానిక కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్యులు, స్థానిక 44వ వార్డు ప్రముఖులు పగిళ్ల మల్లారెడ్డి సీనియర్ నాయకులు, బద్దం రాజారెడ్డి, బద్దం మధుకర్ రెడ్డి యువజన నాయకులు, పిన్నెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల మన్ననలు పొందాలి

- సూర్యాపేటలో రాయల్ స్కానింగ్ సెంటర్ ప్రారంభం
- రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, నివేదిత లక్షాది ముఖ్య అతిథులు

సూర్యాపేట,
జులై 24 : వుదయం ప్రతినిధి

ప్రజలకు నాణ్యమైన వైద్య నిర్ధారణ సేవలను అందుబాటు ధరల్లో అందిస్తూ "రాయల్ స్కానింగ్ సెంటర్" వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ , సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఆకాంక్షించారు. సూర్యాపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ స్కానింగ్ సెంటర్ ను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.వైద్య నిర్ధారణ కీలకం రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, "వైద్య రంగంలో సకాలంలో, కచ్చితమైన వ్యాధి నిర్ధారణ అత్యంత కీలకం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానింగ్, డయాగ్నస్టిక్ సేవలు సూర్యాపేట ప్రజలకు మరింత చేరువ కావడం అభినందనీయం" అని అన్నారు."వైద్య సేవలను కేవలం వ్యాపార కోణంలో కాకుండా సేవా దృక్పథంతో అందించాలి. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా నాణ్యమైన సేవలు అందించాలి. రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, నమ్మకమైన సేవల ద్వారా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవాలి" అని నిర్వాహకులకు సూచించారు. సూర్యాపేట అభివృద్ధిలో వైద్య రంగంసూర్యాపేట జిల్లా కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మెరుగైన వైద్య, ఆరోగ్య సదుపాయాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. "ప్రజలకు ఉపయోగపడే వైద్య సంస్థలు, సేవా సంస్థలు మరిన్ని ఏర్పాటవ్వాలి. అప్పుడే హైదరాబాద్ కు వెళ్లకుండానే స్థానికంగా నాణ్యమైన చికిత్స అందుబాటులో ఉంటుంది" అని అన్నారు.అనంతరం రాయల్ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, "నాణ్యత, నమ్మకం, సేవా దృక్పథమే సంస్థకు మంచి పేరు తీసుకొస్తాయి" అని పేర్కొన్నారునేతల వ్యాఖ్యలుమొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ, సూర్యాపేటలో ఇలాంటి ఆధునిక స్కానింగ్ సెంటర్లు రావడం పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, మున్సిపాలిటీ తరపున అన్ని రకాల సహకారాలు ఉంటాయని తెలిపారు.పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రైవేట్ రంగంలో నాణ్యమైన వైద్య సేవలు పెరగడం స్వాగతించదగిన పరిణామమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, రాయల్ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు, సిబ్బంది మరియు స్థానిక 44వ వార్డు ప్రముఖులు పగిళ్ల మల్లారెడ్డి సీనియర్ నాయకులు, బద్దం రాజారెడ్డి, బద్దం మధుకర్ రెడ్డి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తూడుకుర్తి గురుకుల పాఠశాల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

- నాణ్యతతో కూడిన ఆధునిక సౌకర్యాలు కల్పించాలి : కలెక్టర్, ఎమ్మెల్సీ

నాగర్ కర్నూల్,
జులై 24 (వుదయం బ్యూరో) :

నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తూడుకుర్తి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో ప ర శీ లిం చా రు . ప్ర స్తు తం కొనసాగుతున్న పనుల పురోగతి, చేపడుతున్న పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలు, పూర్తి స్థాయి మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల భవన సముదాయంలోని విద్యార్థుల తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, వంటశాల, పరిపాలనా విభాగం, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతులు, అంతర్గత రహదారులు, విద్యుత్ సౌకర్యాలు, ప్రహరీ గోడ తదితర నిర్మాణ పనులను ప్రభుత్వం రూపొందించిన మ్యాపుతో సరిపోల్చి పరిశీలించారు. అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.విద్యార్థులకు అత్యుత్తమ వాతావరణం కల్పించాలి : కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ గురుకుల విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్యాసంస్థలను ని ర్మి స్తో ం ద న్నా రు . ని ర్మా ణం లో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి పనిని ఇంజినీరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గ్రామీణ విద్యార్థులకు పట్టణ స్థాయి సదుపాయాలు : ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పట్టణ స్థాయి విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తోందన్నారు. తూడుకుర్తిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల భవనం పూర్తయిన తర్వాత పాటు అన్ని వసతులు ఒకేచోట లభిస్తాయన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం అధికారులు నిర్మాణ పనుల ప్రస్తుత స్థితి, పూర్తయిన పనులు, మిగిలిన పనులు, వాటి పూర్తి గడువు తదితర అంశాలను కలెక్టర్, ఎమ్మెల్సీకి వివరించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఆర్డీఓ అర్చన, తహసీల్దార్ తబితా రాణి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

అశ్వారావుపేట జులై 24
(వుదయం ప్రతినిధి)

అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో మండల బి, ఆర్, ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర యువ నాయకులు,మాజీ మంత్రి వర్యులు, బి, ఆర్, ఎస్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల శాసనసభ్యులు శ్రీ కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా *అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు హాజరై మహిపాల్ మరియు నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం స్థానిక ఆసుపత్రిలో పేషంట్లకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు....ఈ సందర్భంగా కెటిఆర్ కి నియోజకవర్గ ప్రజల తరుపున మెచ్చా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీతారామస్వామి,జూపల్లి రమణరావు, సంక ప్రసాద్,మోహన్ రెడ్డి,కాసాని చంద్ర మోహన్,యుఎస్ ప్రకాశ్ రావు, డా.భూక్యా ప్రసాద్,జజ్జూరపు శ్రీరామ్ మూర్తి,సంపూర్ణ,కౌన్సిలర్ కొల్లి రవికిరణ్,మాజీ సర్పంచ్లు నారం రాజ్ శేఖర్, సోమిని ప్రసాద్,తగరం జగన్నాథం,గూడపర్తి వెంకటేశ్వ ర రా వు , బా బు రా వు , చి ప్ప న ప ల్లి

టి ఆర్ ఎస్ లో చేరిన సీనియర్ నాయకుడు

నారాయణపేట
జులై 24(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం విట్ల పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బండగొండ ఆశప్ప శుక్రవారం తెలంగాణ రక్షణ సేన పార్టీ లో చేరినారు. ఈ సందర్భంగా ఆశప్పను టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ పార్టీ లోకి సాధారంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ విస్తరణ కు కృషి చేయాల నీ, విట్లపూర్ గ్రామ అభివృ ద్ధి కి కృషి చెయ్యాలనీ సూచించారు, ఈ కార్యక్ర మంలో దామరగిద్ద మండ ల పార్టీ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్ గౌడ్,విట్లపూర్ గ్రామ టి ఆర్ ఎస్ నాయకు లు గుట్టల భీంశప్ప, గట్టల నర్సింహ, ఇడిగి జగదీష్‌గౌడ్ లు పాల్గొన్నారు.

ధరూర్‌లో గులాబీ హడావుడి: ఘనంగా కేటీఆర్ జన్మదినం

- పార్టీ శ్రేణుల కోలాహలం.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ధరూర్
జులై 24 (వుదయం బ్యూరో

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని స్థానిక వైయస్సార్ చౌక్ వద్ద భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ జన్మదిన వేడుకలను గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయుడు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయుడు,మాట్లాడుతూ, కేటీఆర్ నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, తెలంగాణ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర ఐటీ రంగ అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, యువతకు ఆదర్శ నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు.కేటీఆర్ పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామిఆశీస్సులతో కేటీఆర్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారువెంకటేష్ నాయుడు రాజారెడ్డి జూంపల్లి భరత్ సింహారెడ్డి అల్లపాడు ప్రతాప్ ముని రెడ్డి డ్యామ్ శ్రీను, నరసింహులు, సుధాకర్, శివ, ఆంజనేయులు,అబ్రహాం,చంద్రశేఖర్, మణి వర్ధన్ రెడ్డి, దేవదాసు, రవి, రాజు, మహేష్, కృష్ణ తదితరులు. పాల్గొన్నారు

గంజాయి జాగను కనిపెట్టే జాగిలం.

కల్వకుర్తి
జులై 24 (వుదయం ప్రతినిధి):

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గంజాయి జాగను కనిపెట్టే జాగిలాన్ని జిల్లా క్రైమ్ పోలీస్ అధికారులు తీసుకవచ్చారు.శుక్రవారం జూనియర్ కళాశాలలో గంజాయి సేవించడం వల్ల జరిగే అనర్థాలపై ప్రత్యేక అవగాహన సదస్సు జిల్లా క్రైమ్ పోలీస్ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంజాయి ఉన్నచోటును పసిగట్టి గుర్తించే జాగిలాన్ని తీసుకవచ్చి విద్యార్థులకు వివరించారు. గంజాయి సేవించడం వల్ల , కుటుంబం చిన్నాభిన్నం అ వు తుం ద ని , ఆ రో గ్య రీ త్యా ప్రాణాంతకమని మత్తుకు బానిస కాకూడదని జిల్లా క్రైమ్ పోలీస్ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రైమ్ పోలీసు అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

గ్రామ పంచాయతీ సిబ్బందికి శానిటేషన్ కిట్టు, దుస్తుల పంపిణీ.

వెల్దండ జూలై 24 (వుదయం)
మండల పరిధిలోని వెల్దండ గ్రామ పంచాయతీ సిబ్బందికి వర్షాకాలం సందర్భంగా వ్యాధులకు గురికాకుండా శుక్రవారం గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా శానిటేషన్ కిట్టు మరియు దుస్తు ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీవో గిరి గౌడ్, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, వార్డు సభ్యులు, నాయకులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గుద్దటి కిష్టల్, పసునోజు వాణి పురుషోత్తం,గోసుల కొండల్,ముదికొండ కవిత రమేష్, మసిగుండ్ల వెంకటేష్, మరిపల్లి మంజుల శ్రీను,జంగిలి సునీత ఆనంద్, పిల్లి దేవేందర్, శిరుశనగండ్ల శేఖర్, గోపిరెడ్డి రఘు,రేవల్లి శోభ రాజు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియా స్కూల్ కొండపాక లోనే నిర్మించాలి

ఇక్కడి నుండి తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అఖిలపక్షం నాయకులు

కొండపాక వుదయం యంగ్ ఇండియా స్కూల్ కొండపాక మండలానికి కేటాయించి వర్చువల్ గా శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పుతున్నాడా, లేదా ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అంటూ స్కూల్ ను తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఊహగానాల మధ్యలో కొండపాక మండల వ్యాప్తంగా ఉన్న పలు రాజకీయ పార్టీల తాజా, మాజీ నాయకులు, విద్యావంతులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలుప్రభుత్వాన్ని,అధికారులను ప్రశ్నిస్తున్నారు. గత పది రోజుల నుండి యంగ్ ఇండియా స్కూల్ విషయంలో అంతా ఒక్కటై స్కూల్ నిర్మాణం కోసం పోట్లాడుతున్నా అధికారుల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి చలనం కనబడకపోయేసరికి శుక్రవారం రోజు యంగ్ ఇండియా స్కూల్ సాధన సమితి, అఖిలపక్ష నాయకులు స్థానిక కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు, యంగ్ ఇండియా స్కూల్ ను కొండపాక లోనే నిర్మించాలంటూ, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేసి, అనంతరం జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

కోహీర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులకు శ్రీ రచ్చన్న స్వామి ఆలయ కమిటీ సభ్యుల ఘన సన్మానం

కోహీర్ జులై 24 (వుదయం ప్రతినిధి) కోహీర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రచ్చన్న స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు
?నూతనంగా ఎన్నుకోబడిన కాంగ్రెస్ పార్టీ కోహీర్
?మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన టి. సువర్ణ మల్లన్న పాటిల్.ని పార్టీ కార్యాలయంలో,జగదీశ్వర్ స్వామి నేతృత్వంలో కమిటీ సభ్యులు శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.
?శ్రీ రచన్న స్వామి దేవాలయ అభివృద్ధికి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నూతన మండల అధ్యక్షులు తమ పూర్తి సహకారాన్ని అందించాలని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.
కాంగ్రెస్ మండల అధ్యక్షులు టి. సువర్ణ మల్లన్న పాటిల్ మాట్లాడుతూ,
ఆధ్యాత్మిక కేంద్రాలైన దేవాలయాల అభివృద్ధికి మరియు భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
?ఆలయ కమిటీ నూతన సభ్యులకు కార్యవర్గానికి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.?ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో పనిచేసి శ్రీ రచ్చన్న స్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు.
?ఈ కార్యక్రమంలో బడంపేట్. సర్పంచ్ దయానంద్ పాటిల్.మాజీ. జెడ్.పి.టి.సి రాందాస్. కవెల్లి కృష్ణ.మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటరు సర్వేలో ప్రతి అర్హుడికీ న్యాయం జరగాలి: తహసీల్దార్ రాజు

కాజీపేట, జూలై 24 (వుదయం ప్రతినిధి) :
ఓటర్ల సర్వే ప్రక్రియ (ూ×=) లో ప్రతి అర్హులైన పౌరుడికి న్యాయం జరిగేలా చూడాలని, ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకూడదని కాజీపేట తాహసిల్దార్ రాజు తెలిపారు. 31వ డివిజన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన దీూాలు (దీశీశీష్ట్ర ూావజవశ్రీ ూాటటఅఎవతీం) మరియు దీూాల (దీశీశీష్ట్ర ూావజవశ్రీ ూాస్త్రవత్ం) కు పలు దిశా నిర్దేశాలు చేశారు.

?డివిజన్ వ్యాప్తంగా ఇప్పటికే 78 శాతం సర్వే పూర్తి కావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన 22 శాతం పనిని మరింత వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.
?ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ అధ్యక్షుడు అంకేశ్వర్ సురేందర్, డివిజన్ సూపర్‌వైజర్ సుదర్శన్, నాయకులు కనుకుంట్ల కృష్ణ, సత్తు రమేష్, వెనుకంటి బాలకృష్ణ, వేల్పుల ప్రవీణ్, డిసిసి కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్ మరియు ఇతర సీనియర్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో సీనియర్ లకు అవకాశం ఇవ్వండి

--శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు రాజభద్రయ్య వినతి

హసన్ పర్తి జూలై24 (వుదయం ప్రతినిధి): నామినేటెడ్ పదవుల్లో సీనియర్లకు అవకాశం ఇవ్వాలని కోరుతూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు టిపిసిసి ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య వినతి పత్రం అందజేశారు.
శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజ భద్రయ్య తాను గత 34 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశానని స్పీకర్ కు వివరించారు. అనంతరం రాజభద్రయ్య తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చుటకు సహకరించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కోరగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి సీనియర్ నాయకులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని రాజభద్రయ్యకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య, కాంగ్రెస్ నాయకులు సర్దార్ రాజశేఖర్, కొండల్ రెడ్డి, మంచాల దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

దేశద్రోహులను సమర్థించే కాంగ్రెస్ వైఖరిని ప్రజలు నమ్మరు.

జాతీయ రహదారిపై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం.
మండల అధ్యక్షుడు రాదారపు అశోక్.

ఖానాపురం, జులై 24 (వుదయం ప్రతినిది):దేశద్రోహులను సమర్థించే కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రజలు క్షమించారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాదారపు అశోక్ తెలిపారు. మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దేశద్రోహులను సమర్థించే కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యతిరేక శక్తులకు పరోక్షంగా అండగా నిలుస్తూ దేశ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలుపుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం నీట్ పై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో విధంగా వ్యవహరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. నీట్ వంటి జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్షపై కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని,నీట్ అంటే అర్థం కూడా తెలియని వారు కూడా నేడు వీధుల్లోకి వచ్చి పోరాటాలు చేయడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. తెలంగాణలో విద్యార్థులు రైతులు నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా విస్మరించి ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుపెట్టుకుని అరాచక రాజకీయాలకు పాల్పడటం కాంగ్రెస్ నిజస్వరూపాన్ని బయటపెడుతోందని వ్యాఖ్యానించారు. దేశ సమగ్రత, జాతీయ భద్రత, రాజ్యాంగ పరిరక్షణ విషయంలో భారతీయ జనతా పార్టీ ఎలాంటి రాజీ పడదు.దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తులపై బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్, అనబత్తుల విజయ్, జిల్లా నాయకులు జల్లిమధు, శ్రీనివాస్, అజ్మీరా రమేష్, అటికే కుమారస్వామి, బానోత్ అనిల్, మల్లారెడ్డి, బెల్లం రాజేందర్, నార్లపురం పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈదుల చెరువుల పరిశీలించిన అధికారులు

వెల్దండ జూలై 25 (వు దయం) మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి పక్కన గల ఈధుల చెరువు ఆక్రమణకు గురైతున్నదని చెరువు ఎఫ్ టి ఎల్ అనుమతులు లేకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించార ని వచ్చిన ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి మాధవి తో కలిసి గురువారం జిల్లా పంచాయతీ అధికారి రాము డి ఎల్ పి ఓ .దుర్గాప్రసాద్ శుక్రవారం ఇరిగేషన్ డి ఈ ప్రతాప్ ఏఈ లు చెరువు ఎఫ్ టి ఎల్ ఆన కట్ట ను సందర్శించి పరిశీలించారు నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని పంచాయతీ కార్యదర్శి అధికారులు అడగగా అనుమతులు ఏమాత్రం ఇవ్వలేదని వారికి తెలిపరు
చెరువులో నిర్మించిన ఇందు స్మశాన వాటిక పందుల పెంపకాన్ని చూసి నివ్వెర పోయారు
చెరువులో హిందూ స్మశాన వాటికను ఎలా నిర్మిస్తారని సంబంధిత అధికారులే ప్రశ్నించారు

రాష్ట్ర ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అధ్యక్షుడిగా ప్రవీణ్.

ఖానాపురం, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):తెలంగాణ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడిగా సింగారపు ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా,రాష్ట్ర సంఘం బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారం, వేతనాల అంశం, సేవా నియమాల సాధన కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఆపరేటర్‌కు సంఘం అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

సాంకేతిక ఆధారాలతో రూ.1.75 లక్షల చోరీ కేసు ఛేదించిన బాన్సువాడ రూరల్ సీఐ ఎ. తిరుపయ్య

ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్.. చోరీ సొత్తు, కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

నిజాంసాగర్ జులై 24(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చంపేట్ గ్రామ శివారులో ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు గోల్ బంగ్లా సమీపంలోని నిర్మాణంలో ఉన్న ఏకో టూరిజం కాటేజీల్లో జరిగిన రూ.1.75 లక్షల విలువైన చోరీ కేసును పోలీసులు శాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక ఆధారాల సహాయంతో ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసి, చోరీకి గురైన మొత్తం సొత్తును స్వాధీనం చేసుకున్నారు.
బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. తిరుపయ్య శుక్రవారం కేసు వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, కాటేజీల్లో గతంలో పనిచేసిన ఇద్దరు వ్యక్తులు ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యానికి బానిసలై ఉద్యోగాలు కోల్పోయారు. తమను ఉద్యోగం నుంచి తొలగించిన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్‌పై కక్ష పెంచుకుని ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి సమయంలో మారుతి రిట్జ్ కారు (ూ్రా09జవీ6006)లో పటాన్‌చెరువు నుంచి అచ్చంపేట్‌కు చేరుకున్నారు.
అనంతరం కాటేజీల్లో ఎవరూ లేని సమయంలో గదికి ఉన్న తాళాన్ని రాయితో పగులగొట్టి లోపలికి ప్రవేశించి రెండు కట్టర్లు, రెండు వెల్డింగ్ మిషన్లు, ఒక ఔఖఖూ జూ్రాజు= బాక్స్‌తో పాటు మొత్తం రూ.1.75 లక్షల విలువైన వస్తువులను చోరీ చేసి అదే కారులో తీసుకెళ్లారు. ఈ ఘటనపై ఏకో టూరిజం కాటేజీ సూపర్‌వైజర్ అందె మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి పర్యవేక్షణలో, రూరల్ సీఐ ఎ. తిరుపయ్య నేతృత్వంలో పోలీసులు సాంకేతిక ఆధారాలు, శాస్త్రీయ దర్యాప్తు, టెక్నికల్ డేటాను విశ్లేషించి నిందితులను గుర్తించారు. అదుపులోకి తీసుకుని విచారించగా వారు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.
అరెస్టైన నిందితులు గట్టు రాకేష్ (29) భూపాలపల్లి జిల్లా, తెలంగాణకు చెందినవాడు కాగా, తమ్మినేని లక్ష్మణ్ రావు అలియాస్ శివ (25) ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాకు చెందినవాడని పోలీసులు వెల్లడించారు.
నిందితుల వద్ద నుంచి రెండు కట్టర్లు, రెండు వెల్డింగ్ మిషన్లు, ఒక ఔఖఖూ జూ్రాజు= బాక్స్, మారుతి రిట్జ్ కారు (ూ్రా09జవీ6006) రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సుమారు రూ.1.75 లక్షల విలువైన చోరీ సొత్తును రికవరీ చేసి నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించి, చోరీ సొత్తును పూర్తిగా రికవరీ చేసిన బాన్సువాడ రూరల్ సీఐ ఎ. తిరుపయ్య, నిజాంసాగర్ ఎస్ఐ జె. శివకుమార్, టెక్నికల్ టీమ్‌తో పాటు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

హెల్త్ సెంటర్ ను పరిశీలించిన ఎంపీడీవో వనపర్తి అద్వైత,

ఖానాపురం, జూలై 24 (వుదయం ప్రతినిధి):
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాలనుసారం మండలంలోని మంగళవారిపేట గ్రామంలో హెల్త్ సెంటర్ ను ఎంపీడీవో వనపర్తి అద్వైత పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ త్వరలోనే హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో ని రైతు బావిలో ఉన్న ముసల్ని సురక్షిత ప్రాంతంలో వదిలివేయాలని ఫారెస్ట్ అధికారులకు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొంది సుజాతనాగేశ్వర్ రావు, పంచాయతీ కార్యదర్శి యుగంధర్, వార్డు సభ్యుడు గొంది నరసయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గంగమ్మతల్లి బోనాలు సమర్పణ.

ఖానాపురం, జులై 24 (వుదయం ప్రతినిధి):
వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి వంటలు సమృద్ధిగా వండాలని పిల్లాపాపలు సుఖ సంతోషంగా ఉండాలని యాదవుల కులదైవమైన గంగమ్మతల్లికి యాదవ కులస్తులు అంగరంగ వైభవంగా బోనాలను సమర్పించి మొక్కలు చెల్లించుకున్నట్లు యాదవ కులస్తులు తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలోని యాదవ కులస్తులు గంగమ్మతల్లికి బోనాలను సమర్పించినట్లు తెలుపుతూ, యాదవ కులస్తులు గంగమ్మతల్లికి డప్పుచప్పుల్లతో యాటపోతులను అమ్మవారి వద్దకు తీసుకువెళ్లి నైవేద్యం వండి అమ్మవారిని పసుపు కుంకుమతో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. యాదవుల కులదైవమైన గంగమ్మతల్లికి యాదవులు మొక్కులు చెల్లించిన అనంతరం పోతలింగన్న వద్ద యేటా పోతులను కోసి ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని వర్షాలు సకాలంలో కురవాలని గంగమ్మతల్లిని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్ కొబ్బరికాయ కొట్టి గంగమ్మ తల్లికి ముక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనుషులు భాషాబోయిన ఐలయ్య, జంగిలి రమేష్, రాధరపు వీరస్వామి, బుస ఐలయ్య, బుస అశోక్, జంగిలి రాజు, విజేందర్, వల్లే రవి, శోభన్, ఉప సర్పంచ్ అరె సంపత్, కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు గంగమ్మ తల్లికి కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

రాఘవపూర్ లో వన మహోత్సవ కార్యక్రమం

కామారెడ్డి, జూలై 24 (వుదయం ప్రతినిధి):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ముకుందరెడ్డి ఆదేశాల మేరకు రాఘవపూర్ గ్రామంలో 4000 ఈత మొక్కలు శుక్రవారం నాటడం జరిగింది. ఇందులో కామారెడ్డి సొసైటీ నెంబర్ 1 గ్రూపు వారు 2000 చెట్లు, సొసైటీ నెంబర్ 2 గ్రూపు వారు 2000 చెట్లు నాటడం జరిగింది. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటి పరిరక్షణ కూడా అంతే ముఖ్యమన్నారు. ఈత మొక్కలు పర్యావరణానికి తోడ్పడడమే కాకుండా గీత కార్మికుల వృత్తికి జీవనోపాధి కూడా అందిస్తాయని ఆయన తెలిపారు. కామారెడ్డి ఏపీవో అన్నపూర్ణ మాట్లాడుతూ, ఒక్కొక్క మొక్క పరిరక్షణ కోసం ఐదు రూపాయలు కేటాయిస్తారు అందరూ తమ వంతు బాధ్యతగా మొక్కల సంరక్షణకు పాటు పడాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినీల నరేష్, ట్రైనింగ్ ఏ ఈ ఏస్ అరుణ్ చంద్ర, ఎక్సైజ్ సీఐలు సంపత్ కృష్ణ, సుందల్ సింగ్, స్పైలు విక్రమ్ కుమార్, శ్రీనివాస్, రచన, పంచాయతీ సెక్రెటరీ మాధవి లత, గౌడ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, జీవన్ గౌడ్, చంద్రగౌడ్, నారాగౌడ్, గోపిగౌడ్, శ్రీధర్ గౌడ్, రమేష్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాన్ , ఫరీద్ కానిస్టేబుల్స్ మునావర్ గోరి, పవన్, బాబు, శరత్ , దినేష్, అమృత్ రెడ్డి ,రాజు , శంకర్, వందన, శిరీష తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి రీ-సర్వే ద్వారా భూముల హక్కులకు శాశ్వత భద్రత...

రైతులు పూర్తి సహకారం అందించాలి...
సంగెం గ్రామంలో భూ భారతి రీ-సర్వే అవగాహన సదస్సు...
జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

కోరుట్ల జులై 24 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రీ-సర్వే కార్యక్రమం శుక్రవారం కోరుట్ల మండలం సంగెం గ్రామంలోని సంగమేశ్వర ఫంక్షన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ విచ్చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ రీ-సర్వే ద్వారా గ్రామంలోని అన్ని భూములను శాస్త్రీయ పద్ధతిలో కొలిచి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త మ్యాపులను రూపొందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు చురుకుగా పాల్గొని సర్వే బృందానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.భూ భారతి రీ-సర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దు (విలేజీ బౌండరీ) ను శాశ్వతంగా నిర్ధారిస్తారు అనంతరం గ్రామ కంఠం (ఇళ్ల విస్తీర్ణం ఉన్న ప్రాంతం) లోని ప్రతి ఇంటిని ఆధునిక సర్వే పరికరాల ద్వారా మళ్లీ కొలిచి పాయింట్లు నమోదు చేసి గ్రామంలోని ఇళ్ల సరిహద్దులను ఖరారు చేస్తారు తదుపరి దశలో ప్రభుత్వ భూముల సరిహద్దులను గుర్తించి సర్వే నిర్వహిస్తారు ఇందులో ప్రభుత్వానికి చెందిన చెరువులు కాలువలు రహదారులు ప్రభుత్వ స్థలాలు పోరంబోకు భూములు ఇతర ప్రభుత్వ ఆస్తులన్నింటినీ ఖచ్చితంగా మ్యాపింగ్ చేసి నమోదు చేస్తారు గ్రామ సరిహద్దు గ్రామ కంఠం ప్రభుత్వ భూముల సర్వే పూర్తయిన తర్వాత పట్టా భూముల రీ-సర్వే ప్రారంభమవుతుంది ఇందుకోసం ప్రతి రైతుకు భూ భారతి చట్టం ప్రకారం 9(1) నోటీసు జారీ చేసి ముందస్తు సమాచారం అందజేస్తారు నోటీసులో పేర్కొన్న తేదీ సమయానికి రైతులు తప్పనిసరిగా తమ భూమి వద్ద హాజరుకావాలని సూచించారు సర్వే సమయంలో రైతు ప్రవ్రుతం అనుభవిస్తున్న (ఎంజాయ్మెంట్లో ఉన్న) భూమి ఆకృతి హద్దులు మూలల పాయింట్లు భూమి యొక్క వాస్తవ స్థితిని ఆధునిక సర్వే పరికరాల సహాయంతో నమోదు చేసి ఖచ్చితమైన కో-ఆర్డినేట్లతో కొత్త డిజిటల్ మ్యాపులు రూపొందిస్తారు రైతులు గ్రామ సరిహద్దు నిర్ణయించే సమయంలో తమ భూముల సర్వే నిర్వహించే సమయంలో తప్పనిసరిగా అక్కడే ఉండి తమ భూమి హద్దులను స్పష్టంగా చూపించి సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు ప్రజల సహకారంతోనే భూ భారతి రీ-సర్వే కార్యక్రమం పారదర్శకంగా వేగవంతంగా పూర్తవుతుందని తెలిపారు ఈ అవగాహన సదస్సుకు గ్రామ ప్రజలు రైతులు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై భూ భారతి రీ-సర్వేపై పూర్తి అవగాహన పొందాలని విజ్ఞప్తి చేశారు భూములపై భవిష్యత్తులో తలెత్తే వివాదాలను నివారించి ప్రతి భూయజమానికి స్పష్టమైన హక్కులు కల్పించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు సంగెం గ్రామంలో పంచాయతీ భవనం వివో భవనం డ్రైనేజీ ల నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో భవనాన్ని పరిశీలించి పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు అనంతరం గ్రామంలో మొక్కను నాటారు ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి తహసీల్దార్ కృష్ణ చైతన్య ఎంపిడివో రెవెన్యూ అధికారులు సర్వేయర్ కుమారస్వామి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

కాల్పుల ఘటనను ఛేదించిన మెట్‌పల్లి పోలీసులు...

ఆస్తి వివాదమే హత్యాయత్నానికి కారణం...
సుపారీ ఇచ్చి హత్యకు కుట్ర...
యూపీ నుంచి నాటు పిస్టల్ తెప్పించిన నిందితుల అరెస్ట్

మెట్ పల్లి జులై 24 (వుదయం విలేకరి) మెట్‌పల్లి పట్టణంలో సంచలనం సృష్టించిన కాల్పుల ఘటనను జగిత్యాల జిల్లా పోలీసులు ఛేదించారు ఆస్తి వివాదాల నేపథ్యంలో సొంత అన్న భార్యను హత్య చేసేందుకు ముందస్తుగా కుట్ర పన్నిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు హత్యాయత్నానికి ఉపయోగించిన నాటు పిస్టల్ రెండు సజీవ కార్ట్రిడ్జీలు హోండా పాషన్ ప్రో మోటార్ సైకిల్ ఐఫోన్-11 మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి డీఎస్పీ ఎ రాములు పర్యవేక్షణలో సీఐ బి సురేష్ బాబు ఎస్ఐ పి కిరణ్ కుమార్ నేతృత్వంలోని బృందం సాంకేతిక ఆధారాలు సీసీటీవీ ఫుటేజీలు ఆర్థిక లావాదేవీలు మొబైల్ విశ్లేషణ ఆధారంగా కేసును ఛేదించింది పోలీసుల దర్యాప్తులో పోచమ్మవాడకు చెందిన గోనెల శంకర్ అతని భార్య అనూశ బంధువు గోపి ముత్తయ్య లు ఆస్తి వివాదం కారణంగా గోనెల లక్ష్మిని హత్య చేయాలని కుట్ర పన్నినట్లు తేలింది ఈ కుట్రలో భాగంగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన జేసీబీ డ్రైవర్ సచిన్ కుమార్ అలియాస్ సచిన్ వర్మ ను డబ్బు విదేశాలకు పంపిస్తామని ఆశ చూపి హత్యకు ఒప్పించినట్లు పోలీసులు వెల్లడించారు సచిన్ వర్మ ఉత్తరప్రదేశ్‌లో 40 వేల రూపాయలతో నాటు పిస్టల్ కార్ట్రిడ్జీలు కొనుగోలు చేసి మెట్‌పల్లికి తీసుకువచ్చాడు 2026 జూన్ 15 అర్ధరాత్రి గోనెల లక్ష్మి ఇంటి వద్దకు వెళ్లి కాల్పులు జరపగా బుల్లెట్ లక్ష్యాన్ని తప్పి ఆమె ఎడమ చెంపకు తగిలింది అనంతరం ఘటనను గుర్తు తెలియని వ్యక్తుల దాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు బాధితురాలి శస్త్రచికిత్సలో బుల్లెట్ బయటపడటంతో కేసు కీలక మలుపు తిరిగింది అనంతరం సాంకేతిక ఆధారాల సహాయంతో నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు స్వాధీనం చేసుకున్నవి ఒక నాటు పిస్టల్ రెండు సజీవ కార్ట్రిడ్జీలు హోండా పాషన్ ప్రో మోటార్ సైకిల్ ఐఫోన్-11 మొబైల్ ఫోన్ ఈ కేసును అంతర్రాష్ట్ర స్థాయిలో దర్యాప్తు చేసి విజయవంతంగా ఛేదించిన మెట్‌పల్లి సీఐ బి సురేష్ బాబు ఎస్ఐ పి కిరణ్ కుమార్తో పాటు దర్యాప్తు బృందాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డీఎస్పీ ఎ రాములు అభినందించారు

బోర్నపల్లి నుండి జగన్నాథ్ పూర్ వరకు రహదారిపై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయాలి...

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

రాయికల్ జులై 24 (వుదయం విలేకరి) రాయికల్ మండలం బోర్నపల్లి నుండి జగన్నాథ్ పూర్ వరకు రహదారిపై హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయాలనీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జగన్నాథ్ పూర్ గ్రామం నది దట్టమైన అడవిలో నెలకొని ఉందని ఈ గ్రామం నూటికి నూరు శాతం గిరిజన గ్రామం అని ఇది పెద్దవాగు నది ద్వారా మండలం నుండి వేరు చేయబడింది ఈ గ్రామ ప్రజలు తమ ప్రతి అవసరం కోసం మండల కేంద్రమైన రాయికల్ కు చేరుకోవడానికి దాదాపు 15 కిలోమీటర్లు ప్రయాణించవలసి ఉంటుంది వారికి మండల ప్రధాన కార్యాలయానికి చేరుకునే సౌకర్యాన్ని కల్పించే ఉద్దేశ్యంతో బోర్నపల్లి (గ్రామం) నుండి జగన్నాథపూర్ గ్రామం వెళ్లే రహదారిపై 16.20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఒక ఎత్తైన వంతెనను ప్రతిపాదించడం జరిగింది ఈ వంతెన గ్రామస్థులకు బోర్నపల్లి మీదుగా రాయికల్ మండల ప్రధాన కార్యాలయానికి నేరుగా రవాణా సౌకర్యాన్ని కల్పిస్తుంది ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని జగన్నాథపూర్ గ్రామ గిరిజన ప్రజలకు కలిగే ఇబ్బందులను నివారించడానికి బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వరకు ఉన్న రహదారిపై సుమారు 16.20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఒక ఎత్తైన వంతెన మంజూరు కోసం ఈ విషయాన్ని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి వంతెన మంజూరు కి కృషి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు

ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి...

బీఎల్ఓ ల ఇంటింటి ఫారాల పంపిణీ పరిశీలన...
జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత
గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి...

రాయికల్ జులై 24 (వుదయం విలేకరి) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు రాయికల్ పట్టణం వీరాపూర్ లో బీఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా బీఎల్ఓ లు ఓటర్లకు ఫారాల పంపిణీ వివరాల నమోదు అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఏలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే రీ సర్వే సందర్భంగా మేడిపెల్లి మండలంలోని తొంబర్రావు పేట రాయికల్ మండలం వీరాపూర్ గ్రామాల్లో భూముల రీ సర్వేకు సంభందించిన అవగాహన సదస్సు (గ్రామ సభ) నిర్వహించారు భూమి రీ సర్వే చేయుటలో చట్టం పరిదిలో వున్నా సర్వేయర్ అండ్ బౌండరీ యాక్ట్ 1923 గురించి సర్వే కార్యక్రమాల గురించి సర్వే చేయు పని విదానాల గురించి ఇట్టి గ్రామ సభలో గ్రామ రైతులకు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు ఎంపిడివోలు సంబంధిత సిబ్బంది బీఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు

బోర్‌వెల్స్, బావుల కింద వరి సాగు తగ్గించండి

ఎల్‌నినో ప్రభావం తీవ్రం.. ప్రత్యామ్నాయ పంటల సాగుతో నష్టాలు నివారించండి : మండల వ్యవసాయ అధికారి జి. వీరభద్రం

రాయపర్తి జూలై 24 (వుదయం ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు బోర్‌వెల్స్, బావుల కింద వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం సూచించారు.మహిళా సమైక్య సంఘాలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 20 వరకు పొడి వాతావరణం కొనసాగడంతో పాటు స్వల్ప వర్షపాతం మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండటంతో ఈ ఖరీఫ్‌లో వరి సాగు చేయకుండా కంది, అలసంద, జొన్న, రాగి, కొర్ర వంటి చిరుధాన్యాలు, పప్పుధాన్యాలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ప్రాజెక్టులు, డ్యామ్‌లు పూర్తిస్థాయిలో నిండకపోవడం వల్ల విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశముందని, దీంతో బోర్‌వెల్స్, బావుల్లో నీరు ఉన్నా విద్యుత్ అంతరాయాల కారణంగా సాగునీటి సరఫరా ఇబ్బందులు తలెత్తవచ్చని తెలిపారు. ముఖ్యంగా వరి పంట పూత, కంకి ఏర్పడే కీలక దశలో నీటి కొరత ఏర్పడితే పంట ఎండిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా రైతులు నష్టాలను నివారించి మెరుగైన ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ సమాచారాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని మహిళా సంఘాల ప్రతినిధులను కోరారు.ఈ సమావేశంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు, ఏపీఎం, ఏఈవోలు, సీసీలు, సీఏలు, రైతులు పాల్గొన్నారు.

నిట్ ప్రశ్నపత్రం లీకేజీ కి మద్దతుగా కల్లూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి కేంద్రం బంద్

కోరుట్ల జులై 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం కల్లూర్ గ్రామంలో శుక్రవారం నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ ని నిరసిస్తూ ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బంద్ కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ కల్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్లూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అంగన్వాడీ కేంద్రాలను బంద్ చేయించారు విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఇటువంటి కీలక అంశాల్లో పారదర్శకత జవాబు దారీతనం న్యాయం నెలకొనాలని కోరుతూ ఈ కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్నేని రమేష్ కోరుట్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్ వార్డు సభ్యులు శ్రీధర్ గంగాధర్ కాంగ్రెస్ నాయకులు తర్రా రమేష్ రసూల్ తదితరులు పాల్గొన్నారు

వరద కాలువను సందర్శించిన బిజెపి నేతలు...

రివర్స్ పంపిన ద్వారా వెంటనే వరద కాలువలను నీటిని వదలాలి...
భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి
భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి

కోరుట్ల జులై 24 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వరద కాలువను సందర్శించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ వరద కాలువలో వెంటనే రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని నింపాలని వరద కాలువ వెంబడి ఉన్న రైతుల గోసని వెంటనే గమనించి ప్రభుత్వం అధికారులతో మాట్లాడి నీటిని నింపాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు ఐదు రోజుల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొర తీసుకొని వెంటనే నీటి విడుదల చేయించాలని లేనట్లయితే భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన ఉండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతుందని అలాగే స్థానిక ఎమ్మెల్యేని ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫసల్ భీమా పథకం కూడా రైతులకు అందేలాగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికను రూపొందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ కథలాపూర్ మహేష్ నరెడ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి సర్పంచ్ మల్యాల రమేష్ కాసోజీ ప్రతాప్ కల్లెడ ప్రసాద్ మల్యాల శ్రీకర్ తోకల వినోద్ ముస్కరి కిషోర్ తునికి భూమయ్య భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఆషాడ మాసం అమ్మవారికి కుంకుమ పూజ ముడుపుల సమర్పణ...

గోరింటాకు వేడుకలు...

జగిత్యాల జులై 24 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ చింతకుంటలోని శ్రీ సూర్యధర్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో తేదీ 24 7 2026 ఆషాడమాసం శుక్రవారం దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం చేపట్టారు పారాయణం అనంతరం మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డీప్ ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి అమ్మవారి శేష వస్త్రం అమ్మవారి ప్రసాదం వేసుకోవడం ఆలయ పూజారి ఆశీర్వచనంతో అందజేశారు అనంతరం అమ్మవారికి ముడుపులు కట్టారు ఆషాడ మాసం సందర్భంగా మహిళలు గోరింటాకు వేడుకలు నిర్వహించారు వేడుకల్లో పాల్గొన్న మహిళలను లక్కీ ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమతులను అందజేశారు ఇట్టి బహుమతులు రేగొండ శ్రీహరి లక్ష్మీ దంపతులు దాతలుగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ వడ్డగట్ల రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వర్ణాల శ్రీనివాస్ మహిళా సభ్యులు కొట్టాల లతా భారతాల గీత రాణి సంధ్య అన్నపూర్ణ భాగ్యలక్ష్మి రేగొండ లక్ష్మి దేవి పద్మావతి సునీత హర్షిని దివ్య భావన సుజాత విజయలక్ష్మి మౌనిక అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

ఉద్యోగులు విశ్రాంతర ఉద్యోగుల కోసం వెంటనే వెల్ నెస్ సెంటర్ మంజూరు చేయండి...

మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల జులై 24 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో
ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగుల కోసం వెంటనే వెల్ నెస్ సెంటర్ మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ వెల్ నెస్ సెంటర్ మంజూరు చేస్తామని సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం ఉందని అట్టి సమావేశానికి హాజరు కావాలని కోరినట్లు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు

బిఎల్ఏ సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం...

ఎస్ఐఆర్ కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి జులై 24 (వుదయం విలేకరి) మెట్‌పల్లి పట్టణంలో బిఎల్ఏ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమావేశానికి ఎస్ఐఆర్ కోరుట్ల నియోజకవర్గ కో ఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు లు హాజరయ్యారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేయాలని ప్రతి బిఎల్ఏ బిఎల్ఏ సూపర్‌వైజర్ సమన్వయంతో పని చేసి నిర్దీత గడువు లోపు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు అనంతరం మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ ను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని బిఎల్ఏ బిఎల్ఏ సూపర్‌వైజర్లకు సూచించారు ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ను 100 శాతం పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అజయ్ కో ఆప్షన్ సభ్యులు మాధవ రెడ్డి ని జువ్వాడి నర్సింగ రావు మానాల మోహన్ రెడ్డి లు కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ వైస్ చైర్మన్ ఒంకార్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసోద్దీన్ బిఎల్ఎ బిఎల్ఏ సూపర్వైజర్లు పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

డాక్ బంగ్లా ప్రాంతంలో కౌన్సిలర్ వేధింపులు

రిటైర్డ్ ఎస్సై కుటుంబం ఆవేదన...?

మురికి కాల్వ అంశంపై వివాదం...
న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి...

కోరుట్ల జులై 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని డాక్ బంగ్లా ప్రాంతంలో ఇంటి ముందు ఉన్న మురికి కాల్వ నమన్య విషయంలో స్థానిక 32వ వార్డు కౌన్సిలర్ వసీఉర్ రెహమాన్ వసీం తమను వేధిస్తున్నారని రిటైర్డ్ ఎస్సై సయ్యద్ హషం ఆయన భార్య కనిస్ ఫాతిమా ఆవేదన వ్యక్తం చేశారు తమ ఇంటి ముందు ఉన్న కాల్వ విషయమై కౌన్సిలర్ అనుచితంగా ప్రవర్తిస్తున్నారని 25 వేల రూపాయలు ఇస్తే కాల్వను అలాగే ఉంచుతామని లేదంటే స్థలాన్ని ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని కనిస్ ఫాతిమా ఆరోపించారు తాము ఎన్నో సంవత్సరాలుగా అదే ఇంటిలో నివసిస్తున్నప్పటికీ ఇటీవల కాలంలో కావాలనే ఒత్తిడి తెచ్చి మానసికంగా వేధిస్తున్నారని ఆమె తెలిపారు ప్రజాప్రతినిధిగా సమస్యలను పరిష్కరించాల్సిన కౌన్సిలర్ తమపై అనవసర ఒత్తిడి తీసుకురావడం బాధాకరమని పేర్కొన్నారు ఈ విషయంపై ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని రిటైర్డ్ ఎస్సై కుటుంబం విజ్ఞప్తి చేసింది అలాగే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు

ఎస్ఐఆర్ ను నిర్లక్ష్యం చేయవద్దు...

కాంగ్రెస్ శ్రేణులను కోరిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల జులై 24 (వుదయం ప్రతినిధి) కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు ఆషామాషీగా తీసుకోవద్దని నిర్లక్ష్యంగా ఉండవద్దని పకడ్బందీగా పని చేసి నియోజకవర్గంలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా గల్లంతు కాకుండా చూడాలన్నారు శుక్రవారం కోరుట్ల మున్సిపల్ అనుబంధ గ్రామమైన ఎకిన్ పూర్ ఇదే మండలంలోని అయిలాపూర్ లో ఎస్ఐఆర్ కార్యక్రమాలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా అయిలాపూర్ లో 100శాతం ఫలితాలు సాధించిన ముగ్గురు బిఎల్ఓ లను జువ్వాడి కృష్ణారావు సన్మానించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి అయిలాపూర్ సర్పంచ్ రామకృష్ణ ఎక్కిన్పూర్ వార్డ్ సభ్యురాలు మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం అందే మారుతి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బండ్ల సరోజన డాక్టర్ బెజ్జరాపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఉచిత ఫౌండేషన్ కోర్సుకు

దరఖాస్తుల ఆహ్వానం...

జగిత్యాల జులై 24 (వుదయం ప్రతినిధి) బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్ లో నిర్వహించే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సులో ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్ లైన్ ద్వారా ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు గ్రూప్-1 గ్రూప్-2 గ్రూప్-3 గ్రూప్-4 బ్యాంకింగ్ ఎస్ ఎస్ సి ఆర్ ఆర్ బి పోలీస్ నియామక పరీక్షలకు ఈ కోర్సు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ఉమ్మడి కరీంనగర్ జగిత్యాల పెద్దపల్లి జిల్లాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ అనాథ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు ఈ నెల 25 నుంచి ఆగస్టు14 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఎంపికైన అభ్యర్థుల జాబితా ఆగస్టు 18న ప్రకటిస్తామని పేర్కొన్నారు ఆగస్టు 20 నుంచి 24 వరకు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించి ఆగస్టు 25 నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు డిగ్రీలో సాధించిన మార్కులు రిజర్వేషన్ నిబంధనలు అందుబాటులో ఉన్న సీట్ల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు దరఖాస్తులను ఎఎఎ.ఎస్ఎస్.ఎస్ఎఎ.బస ఎఎఅతీఎశ్రీవ .ఎస్ఎస్ఎ.స్ఎశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా సమర్పించవచ్చని మరిన్ని వివరాలకు 08782268686 నెంబర్ ను బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆఫీసు వేళల్లో నేరుగా సంప్రదించాలని సూచించారు

కోర్టు భవనాల నిర్మాణం

త్వరలో పూర్తవుతుంది...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల జులై 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో 23 కోట్ల 65 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన కోర్టు భవనాల సముదాయం రెండు మాసాల్లో పూర్తవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో నిర్మిస్తున్న నూతన కోర్టు భవనాలను స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల కు న్యాయస్థానం రావడం జరిగిందని కానీ సొంత భవనం లేక న్యాయవాదులకు సిబ్బందికి కక్షిదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని దీన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కి నూతన కోర్టు భవన నిర్మాణాలు అన్ని హంగులతో నిర్మించేలా నిధులు మంజూరు చేయాలని కోరగా 23 కోట్ల 65 లక్షల రూపాయలు 2024 సంవత్సరంలో మంజూరు చేశారని అదే సంవత్సరం ఆగస్టులో టెండర్లు కూడా పూర్తయి నిర్మాణం ప్రారంభమైందని వచ్చే ఆగస్టు మాసం చివరి వరకు నిర్మాణ పూర్తవుతుందన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు ఈ సమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి కౌన్సిలర్ శోగ్రాభి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఆడెపు మధు ఎతిరాజం నర్సయ్య స్థానిక న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి...

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి..
మెట్‌పల్లి లోని గురుకుల కళాశాల డబ్బా గ్రామంలోని మిషన్ భగీరథ గ్రిడ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్

మెట్ పల్లి జులై 24 (వుదయం ప్రతినిధి) విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు శుక్రవారం మెట్‌పల్లి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలను సందర్శించిన ఆయన కళాశాల వంటగదిని పరిశీలించారు వంటశాల పరిశుభ్రత ఆహార పదార్థాల నాణ్యత భోజన తయారీ విధానాన్ని పరిశీలించి విద్యార్థులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన పోషక విలువలు కలిగిన నాణ్యమైన భోజనాన్ని అందించాలని కళాశాల ప్రిన్సిపల్‌కు సూచించారు విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు అనంతరం పదో తరగతి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం నిరంతర శ్రమ విజయానికి పునాదులని పేర్కొంటూ ఉన్నత విద్యను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ లింబాద్రి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు అనంతరం ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని మిషన్ భగీరథ గ్రిడ్‌ను సందర్శించి తాగునీటి శుద్ధి సరఫరా వ్యవస్థను పరిశీలించారు నీటి నాణ్యత పరీక్షల వివరాలను అడిగి అధికారులను తెలుసుకుని ప్రజలకు ఎల్లప్పుడూ స్వచ్ఛమైన సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు నిర్వహణలో లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు అదేవిధంగా ఇబ్రహీంపట్నం మండలం ఏర్దండి గ్రామంలో ఎల్ ఆర్ ఎస్ అప్లికేషన్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈఎంబి జానకి తహసీల్దార్ వరప్రసాద్ ఎంపీడీవో గణేష్ ఎంపీఓ రామకృష్ణ రాజు గ్రామ సర్పంచ్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

జగిత్యాల జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్

చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటన వివరాలు...

జగిత్యాల జులై 24 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం (జూలై 25) జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు పర్యటనలో భాగంగా ఉదయం హైదరాబాద్ లోని మాదినగూడ మియాపూర్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటారు అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం చింతలపేట గ్రామానికి చేరుకుని ఇటీవల హత్యకు గురైన కర్రె సునీత కుటుంబ సభ్యులను పరామర్శించి వారినీ ఓదార్చనున్నారు తదుపరి మధ్యాహ్న భోజన విరామం అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలం రహీంకాన్‌పేట గ్రామానికి బయలుదేరి వెళ్తారు

బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...

మండల అధ్యక్షులు మేడవేణి శ్రీధర్

జగిత్యాల జులై 24 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి బుగ్గారం మండల అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ పిలుపునిచ్చారు బుగ్గారం మండలం లోని ఓ ఫంక్షన్ హాల్ లో బిజెపి బుగ్గారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి బిజెపి బుగ్గారం మండల ఇన్చార్జ్ కట్ట మహేష్ కొమ్ము రాంబాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్ మాట్లాడుతూ బుగ్గారం మండలంలో బిజెపిని గ్రామీణ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ స్థానిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు అనంతరం ముఖ్య నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా విలాసాగరం వంశీ తోపాటు పలువురు బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి నాయకులు పార్టీలోకి ఆహ్వానించారు ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి దొనకంటి అనిల్ పార్టీ ఉపాధ్యక్షులు కప్పల నరేష్ కప్పల మల్లేష్ సుంకం ప్రశాంత్ సుంకం గంగారెడ్డి సాన మల్లేశం బరతపు సంజు చేనవెని మల్లేష్ వెంకటేష్తోపాటు మండల నాయకులు వివిధ మోర్చాల బాధ్యులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

త్రిశక్తి మాత ఆలయంలో ముగియనున్న వారాహి నవరాత్రులు...

అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులు...
గణపతి చండి వారాహి హోమం

కోరుట్ల జులై 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జాన్సీరోడ్డు లో గల త్రిశక్తి మాత ఆలయంలో గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా వారాహి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు కోరిన భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారికి నిత్య పూజలు నిర్వహిస్తున్నారు ఆషాడ మాసంలో వారాహి నవరాత్రులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు శత్రువుల నుండి రక్షణ కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తులు అపార నమ్మకం ఈ నవరాత్రులు జూలై 15వ తేదీ నుండి మొదలై జూలై 24వ తేదీ వరకు వారాహి నవరాత్రులు జరుగుతాయని జూలై 25 శనివారం వారాహి మాత నిమజ్జనోత్సవం కన్నుల పండుగ జరుగుతుందన్నారు గురువారం రాత్రి 9వ రోజు సందర్భంగా వారాహి మాత ఉత్సవమూర్తికి పంచామృతాలతో అభిషేకాలు గణపతి చండీ వారాహి హోమాలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు త్రిశక్తి మాత దేవాలయంలో గత సంవత్సరం కూడా వారాహి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించామని ఈ ఏడాది నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలో గల త్రిశక్తి మాత ఆలయంలో ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని త్రిశక్తి మాత అమ్మవారిని వారాహిమాతను దర్శించుకుంటున్నారని దసరా నవరాత్రులకు వారాయి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని ఈ వారాహిమాతకు రాత్రి వేళల్లో మాత్రమే పూజలు నిర్వహిస్తారని వారాహిమాతకు రాత్రి వేళలోనే ధూప దీప నైవేద్యం అభిషేకం హోమం వంటి కార్యక్రమాలు ఉంటాయని ఈ వారాహిమాతకు నూర్యాన్తమ సమయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకుంటామని తెలిపారు

రాజ్యాంగ రక్షణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం...

తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
ఎస్ ఐ ఆర్ కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి

మెట్ పల్లి జులై 24 (వుదయం విలేకరి) మెట్‌పల్లి పట్టణంలో రాజ్యాంగ రక్షణ దళ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు ఇట్టి నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఎస్ఐఆర్ కోరుట్ల నియోజకవర్గ కో ఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్ వార్డు కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ శాంతియుతంగా తమ హక్కుల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమన్నారు విద్యార్థుల గొంతుకను అణచి వేయాలని చేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు దేశ భవిష్యత్తు అయిన విద్యార్థుల హక్కులను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థి విద్యార్థుల ఆకులను కాపాడాలని సూచించారు

ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు తో పాటు ఎస్ఐఆర్ కోరుట్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ మానాల మోహన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్ పలువురు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ...

అదనపు ఎస్పీ చేతన్ నితిన్

కోరుట్ల జులై 24 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ నిర్వహణ రికార్డుల నిర్వహణ పెండింగ్ కేసుల దర్యాప్తు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు స్టేషన్ లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను మర్యాదపూర్వకంగా స్వీకరించి చట్టపరంగా వెంటనే స్పందించాలని ఆదేశించారు మహిళలు చిన్నారులపై జరిగే నేరాల విషయంలో అత్యంత సున్నితంగా వ్యవహరించాలని మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ గ్రామాలు పట్టణాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని రాత్రి పూట పెట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు ఈ తనిఖీలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణ ఎస్ఐ రవి కిరణ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

మంది పల్లి పాఠశాల వంట ఏజెన్సీకి షోకాజ్ నోటీస్ జారీ

- మధ్యాహ్న భోజన మెనూ పాటించకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం

మరికల్

జూలై 24(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నిర్దేశిత మెనూను పాటించకపోవడంపై జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆ రోజు మెనూ ప్రకారం వెజిటేబుల్ కర్రీ, గుడ్డు, సాంబారు వడ్డించాల్సి ఉండగా, వంట ఏజెన్సీ నిర్వాహకులు కేవలం గుడ్డు, సాంబారు మాత్రమే తయారు చేసినట్లు గుర్తించారు. వెజిటేబుల్ కర్రీ ఎందుకు తయారు చేయలేదని నిర్వాహకులను ప్రశ్నించారు.విద్యార్థులకు అందించే ఆహారంలోకూడా నిర్లక్ష్యంప్రదర్శించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, వంట ఏజెన్సీ నిర్వాహకులకు వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను (హెచ్ఎం) ఆదేశించారు.అంతకు ముందు పాఠశాలలో 4 వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు చెబుతున్న గణితం పాఠ్యాంశాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో , కూడికలు తీసివేతలను బోర్డుపై చేయించి వారి సామర్థ్యాన్ని గుర్తించి అభినందించారు. ఫ్రైడే డ్రై డేను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్... ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. గ్రామంలోని పలు నివాసాలను సందర్శించి నీటి తొట్టెలు, కుండీలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తనిఖీ చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అని ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొట్టెలు, కుండీల్లో ఎక్కువ రోజుల పాటు నీటిని నిల్వ ఉంచడం వల్ల దోమల లార్వా పెరిగి దోమల సంఖ్య అధికమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇళ్లలో, ఇంటి ఆవరణలో ఎక్కువకాలం నీటిని నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.పంచాయతీ కార్యాలయ రికార్డుల పరిశీలన...మందిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కార్యాలయ రికార్డులు, జనన-మరణ ధ్రువపత్రాల నమోదులు, వివాహ రిజిస్ట్రేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్న నేపథ్యంలో కొత్త భవన నిర్మాణంపై సర్పంచ్, కార్యదర్శితో చర్చించారు.పంచాయతీకి ఇప్పటివరకు ఎంత నిధులు వచ్చాయి, వాటిని ఏ పనులకు వినియోగించారు, ప్రస్తుతం ఎంత నిధులు అందుబాటులో ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయా అని కార్యదర్శిని ప్రశ్నించగా, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.11 లక్షలు అందాయని, 16వ ఆర్థిక సంఘం నిధులు ఇంకా విడుదల కాలేదని కార్యదర్శి వివరించారు. అలాగే పంచాయతీకి ఉన్న ఆర్థిక వనరులు, ఆస్తి పన్ను, ఇతర ఆదాయ వనరులపై కూడా కలెక్టర్ ఆరా తీశారు.గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 1,058 మంది ఓటర్లలో మరణించిన 26 మంది పేర్లను తొలగించినట్లు, అలాగే 15 డబుల్ ఓట్లను గుర్తించి తొలగించినట్లు బీఎల్వోలు తెలిపారు. వివాహం తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిన 20 మంది మహిళల ఓట్లను కూడా తొలగించినట్లు వివరించారుఈ సందర్భంగా తొలగించిన మహిళలకు వారి మెట్టినింటి ప్రాంతంలో ఓటు నమోదు జరిగిందా లేదా అని కలెక్టర్ ప్రశ్నించారు.అందుకు బీఎల్వోలు, వారి ఎపిక్ నంబర్లను పరిశీలించిన తర్వాతే జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు, మరో రెండు రోజుల్లో గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు.గ్రామంలోని బీసీ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సురేందర్ రెడ్డి, గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, రోడ్డు సమస్యకు పరిష్కారం చూపేలా తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం ధన్వాడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయంలో ధరణి పెండింగ్ ఫైళ్లు, మీ సేవా దరఖాస్తులను పరిశీలించి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఎలా జరుగుతోందో, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నారో తహసీల్దార్ సింధూజను అడిగి తెలుసుకున్నారు.

యోగీశ్వరుల సాహచర్యమూ స్వస్థత కలిగిస్తుంది....

- శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.....

వుదయం న్యూస్

శివ్వంపేట జులై 24....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన గురు పీఠంలో కొలువుదీరిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి శిరిడీ సాయిబాబా దేవత మూర్తులకు నేడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు శుక్రవారం ఆషాద శుద్ధ దశమి పురస్కరించుకొని . మధ్యాహ్న హారతి అనంతరం శ్రీ గురు పీఠం ప్రధానార్చకులు శాస్త్రాల నటరాజ్ శర్మ తో కలిసి. పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ బాబా గురించి ఇలా వివరించారు .బాబా వాక్కు, ఊదీ, ఆశీర్వాదం ఔషధాలుగా పనిచేసి జబ్బుల్ని తగ్గిస్తాయని తెలుసు కున్నాం కదా! చివరికి బాబా సాహచర్యం కూడా రోగాల్ని నయం చేస్తుందనేందుకు ఈ లీలే నిదర్శనం. కోపర్గాం తాలూకా కొరాలే గ్రామానికి చెందిన అమీర్ శక్కర్ కసాయి జాతివాడు. బాంద్రా లో కమీషన్ వ్యాపారం చేస్తుండేవాడు. అతనికి మంచి పలుకుబడి ఉంది. బాబా అంటే అమీర్కు ఎనలేని ప్రేమ. కొన్నాళ్లకు అమీర్ కీళ్లవాతం బారినపడ్డాడు. వ్యాపారం చేసే ఓపిక లేక దానినిమానుకుని షిరిడీకి వచ్చి బాబా పాదాలపై పడ్డాడు. బాబా అతనిని చావడిలో ఉండమన్నారు. అమీర్ ఉలిక్కిపడ్డాడు.చావడి శిథిలావస్థలో ఉంది. కుక్కలు, కుష్ఠు వ్యాధిగ్రస్తులు తిరుగాడుతుండేవారు. దానికి తోడు విషప్రాణులు యథేచ్ఛగా సంచరిస్తుండేవి. పైగా నిత్యం మురుగునీటితో నేలంతా చెమ్మతో ఉండేది. ఈ వాతావరణం కీళ్ల వ్యాధిగ్రస్తులు ఉండేందుకు ఏమాత్రం అనుకూలం కాదు. అయినా బాబా వాక్కే ఔషధం కదా! చావడిలోనే ఉండేవాడు. అక్కడి నుంచి కదలడానికి కూడా అతనికి అనుమతి లేదు. అయితేనేం, అమీర్కు ఒక రకంగా అదృష్టం కలిసొచ్చింది.రోజూ ఉదయం బాబా చావడి మీదుగా భిక్షకు వెళ్లేటప్పుడు, సాయంకాలం చావడి ఎదురుగా బాబా నిలబడినప్పుడు, ద్వారకామాయికి భక్తులతో వచ్చేటప్పుడు కంటికి నిండుగా బాబాను దర్శించుకునే వాడు. పైగా రోజు విడిచిరోజు బాబా చావడిలోనే నిద్రించేవారు. రాత్రివేళల్లో అమీర్, బాబా మనసు విప్పి మాట్లాడుకునే వారు. ఈ మాత్రం సహవాసం దక్కడమూ అదృష్టమే కదా! అనుకుని అమీర్ అన్నిటికీ ఓర్చుకుని తొమ్మిది నెలలు అక్కడే ఉన్నాడు.ఇక, అక్కడ ఉండలేక ఒకరోజు రాత్రికి రాత్రే చెప్పాపెట్టకుండా కోపర్గాం పారిపోయి ఒక సత్రంలో తలదాచుకున్నాడు. అక్కడ ఓ సాధువు ప్రాణాపాయ స్థితిలో 'దాహం...దాహం' అని మూలుగుతూ కనిపించాడు. అమీర్ సాధువుకు నీళ్లు పట్టించాడు. కానీ, కొద్దిసేపటికే మరణించాడు. అమీర్కు భయం పట్టుకుంది. సాధువు మృతి కేసు తన మెడకు చుట్టుకుంటుందని వణికిపోయాడు. బాబా ఆజ్ఞ లేకుండా షిరిడీ వదిలినందుకు తగిన శాస్తి జరిగింద నుకుంటూ షిరిడీకి తిరుగు ప్రయాణమయ్యాడు. దారి పొడవునా సాయి నామస్మరణ చేస్తూనే ఉన్నాడు. తెల్లారేసరికి షిరిడీ వచ్చేసి 'ఇక ఎప్పుడూ ఆజ్ఞ జవదాటనని, క్షమించమ'ని బాబాను వేడుకున్నాడు. బాబా అమీర్ను ఆశీర్వదించారు. కొన్నాళ్లకే అతని కీళ్లజబ్బు నయమైంది.బాబా అతనికి ఇంతకూడా వైద్యం చేయలేదు. కేవలం బాబా సాహచర్యమే అతనిని ఆరోగ్య వంతుణ్ణి చేసింది. ఓపికతో వేచిచూస్తే ఫలితం ఉంటుందనడానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వీరనాగమ్మ అమ్మవారిని దర్శించి, పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

- కంప్యూటర్ ల్యాబ్‌కు తక్షణం టీచర్ నియామకానికి ఆదేశం

నాగర్ కర్నూల్,

జులై 24 (వుదయం ప్రతినిధి) :

నాగర్‌కర్నూల్ పట్టణం 16వ వార్డులో శుక్రవారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. వీరనాగమ్మ అమ్మవారి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే 16వ వార్డులో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ వీరనాగమ్మ అమ్మవారి పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే గారు ప్రార్థించారు.ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అధికారులకు ఆదేశాలు అనంతరం అదే వార్డులోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థుల విద్యాభ్యాసం, కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణపై ఆరా తీశారు. కంప్యూటర్ ల్యాబ్‌కు సంబంధించి ఉపాధ్యాయుడు లేకపోవడాన్ని గమనించిన ఎమ్మెల్యే గారు వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. తక్షణమే కంప్యూటర్ ల్యాబ్‌కు ఉపాధ్యాయుడిని నియమించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల దువుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ సింధురాజు, ఎస్సీ సెల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ నిరంజన్, కౌన్సిలర్లు శంకర్, ఖాజాఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వార్డు ప్రజలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు

SIR ఫార్ముల డిజిటైజేషన్‌లో గడి పెద్దాపూర్ BLO ప్రణయకు అభినందనలు

మెదక్

జిల్లా 24(వుదయం) ప్రతినిధి

/ అల్లాదుర్గం మండలంలో SIR ఫార్ముల డిజిటైజేషన్ ప్రక్రియను అందరికంటే ముందుగా విజయవంతంగా పూర్తి చేసినందుకు గడి పెద్దాపూర్ గ్రామానికి చెందిన BLO ప్రణయ ను అల్లాదుర్గంఎమ్మార్వో మల్లయ్య గారు అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో గారు మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో BLOల సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, SIR ఫార్ముల ప్రక్రియను మండలంలోనే ముందుగా పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. ఇదే నిబద్ధతతో భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, సంబంధిత BLO ప్రణయ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, జీపిఓలు, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

రాచన్న స్వామి ఆలయ నూతన కమిటీ ఏర్పాటు

"ఎన్నికైన సభ్యులకు ఘన సన్మానం" "నియామకం పత్రాలు అందజేత "

కోహీర్,

జులై 24 (వుదయం ప్రతినిధి):

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బడంపేట శ్రీ రాచన్న స్వామి ఆలయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరణ కమిటీని నియమించింది. ఈ మేరకు రెవెన్యూ (దేవాదాయ) శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆలయ కమిటీ కోసం దరఖాస్తు చేసుకున్న 14 మంది సభ్యుల నేపథ్యం మరియు పోలీస్ వెరిఫికేషన్ నివేదికలను మెదక్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ద్వారా పరిశీలించిన అనంతరం, 2026 జూన్ 9న దేవాదాయ శాఖ డైరెక్టర్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఆ ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం ఈ 14 మందితో కూడిన కమిటీ నియామకానికి ఆమోదం తెలపగా, ఈ కమిటీ పదవీకాలం మూడేళ్ల పాటు ఉండనుంది. కమిటీ సభ్యులు: జగదీశ్వర్ స్వామి. అక్షయ్ జాడే. సరస్వతి.శిరిపాల్. గోపాల్.ప్రతాప్‌రెడ్డి.నర్సింహులు. రాచన్న.సతీష్.రాజు.రాజు. మురళీధర్.బాపూజీ.రాజ్‌కుమార్. కమిటీ సభ్యులుగా ఎంపికైన వారికి బడంపేట శ్రీ రాచన్న స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి, నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, గ్రామ సర్పంచ్ దయానంద్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య లేకుండా చూస్తాం ఏఈ శ్రీకాంత్

మిరుదొడ్డి,

జులై 24 వుదయం:

విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ధర్నారం గ్రామపంచాయతీ పద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ స్పందించి విద్యుత్ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గత కొద్ది రోజులుగా విద్యుత్ అంతరాయం తీవ్రమైందని తెలిపారు. వారం రోజుల్లో గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా ప్రభుత్వ సూచనల మేరకు అందించే విధంగా చూస్తానని వెల్లడించారు. గ్రామంలో ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లను వెంటనే సరి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఏఈ శ్రీకాంత్ హామీతో రైతులు శాంతించి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ బాలరాజు, వార్డు సభ్యులు పలువురు పాల్గొన్నారు.

గిరిజన బాలికల చదువులకు వసతి కరువు

- గద్వాల జిల్లా కేంద్రంలో ట్రైబల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని పివైఎల్ వినతి

గద్వాల

జూలై 24 (వుదయం బ్యూరో)

జోగులాంబ గద్వాల: జిల్లా కేంద్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థినుల భవిష్యత్తు వసతి సమస్యల మధ్య ప్రశ్నార్థకంగా మారుతోందని, వారికి సురక్షితమైన వసతి కల్పించేలా ట్రైబల్ (గిరిజన) బాలికల హాస్టల్‌ను వెంటనే మంజూరు చేయాలని పివైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని మారుమూల తండాలు, గ్రామాల నుంచి విద్యాభ్యాసం కోసం జిల్లా కేంద్రానికి వచ్చే గిరిజన విద్యార్థినులు సరైన వసతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు ప్రైవేట్ హాస్టళ్లలో నివాసం భారంగా మారడంతో, పలువురు చదువును మధ్యలోనే విరమించు కోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, జిల్లా కేంద్రంలో అన్ని మౌలిక వసతులతో కూడిన ట్రైబల్ బాలికల హాస్టల్‌ను అత్యవసరంగా ఏర్పాటు చేసి, ఈ విద్యా సంవత్సరంలోనే అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. గిరిజన విద్యార్థినుల విద్యా హక్కును పరిరక్షించే దిశగా జిల్లా యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకుని, హాస్టల్ మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మిచేడు కార్తీక్, గంజిపేట కోళ్ల ఆంజనేయులు, రాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి

దుబ్బాక,

జూలై 24 వుదయం:

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు ప్రతి శుక్రవారం 'డ్రై డే' విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని గౌడ యూత్ అధ్యక్షులు, రామాలయం వైస్ చైర్మన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కర్ణంపల్లి రమేష్, పర్శ రామ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బందితో కలిసి డ్రై డే కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండే కొబ్బరి బొండాలు, పాడైన టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు పేరుకుపోకుండా చూడాలని సూచించారు. మురుగు గుంతలను పూడ్చివేయాలని, నీరు నిల్వ ఉండే కుంటలు, గుంతల్లో ఆయిల్ బాల్స్ లేదా కిరోసిన్ చల్లాలని తెలిపారు. దోమల కాటు నుండి రక్షణ పొందేందుకు పొడవాటి చేతుల దుస్తులు ధరించాలని, జ్వరం వచ్చిన వెంటనే రక్తపరీక్షలు చేయించుకోవాలని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వైద్య సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందితో కలిసి ప్రతి వారం డ్రై డే కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా జెఎస్ఆర్ జన్మదిన వేడుకలు..

హుస్నాబాద్,

వుదయం (జులై 24)

హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వృక్షప్రసాద దాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, కేబీ కాలనీలో ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో గత 4 సంవత్సరాలుగా ఆపదలో ఉన్న ప్రతి పేదవారికి తనవంతు సహాయం చేస్తూ ఆదుకుంటున్న గోప్ప మానవతా వాది జేఎస్ఆర్ అని కొనియాడారు.ప్రతి వేసవి కాలంలో బాటసారులకు, ప్రజలకు కూల్ ఫ్రిజ్ ఏర్పాటు చేసి, దాదాపు 50 లక్షలు స్వంత ఖర్చులతో చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహం తీరుస్తున్నారని తెలిపారు. నిరుపేద కుటుంబంలో మరణించిన వ్యక్తి కుంటుంబానికి బాసటగా బియ్యం పంపిణీ చేస్తున్నారని చెప్పారు. అనేక మంది కుటుంబాలకు ఆసరాగా తనవంతు సహాయం చేస్తూ పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచారని కొనియాడారు. ఆ భగవంతుడు జేఎస్ఆర్ ని సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ జన్మదిన వేడుకలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షురాలు కాదాసు దీపీకా, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లె లక్ష్మయ్య బొప్పిశెట్టి సాయిరామ్,అకోజు అరుణ్ కుమార్, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు పూదరి కిష్టయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, పోలోజు రవీందర్, కాదాసు నర్సయ్య, లకావత్ శారద, ఆశాడపు శ్రీనివాస్, నల్లా మహేందర్ రెడ్డి, నాయకులు బోసగిరి రాజేష్, గౌరవేని తిరుపతి, వొద్ధిరాల అశోక్, న్యాలం సందీప్, రామకృష్ణ, వేణుగోపాల్, నేరెల్ల రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యరత్న నేషనల్ అవార్డు 2026కు ఎంపికైన డాక్టర్ హేమ్రాజ్ సింగ్ సన్మానం

దుబ్బాక,

జూలై 24 వుదయం:

వైద్యరత్న నేషనల్ అవార్డు 2026 కు ఎంపికైన దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమ్రాజ్ సింగ్ ను దుబ్బాక నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చిందం కరుణాకర్ మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యం కోసం అనునిత్యం కృషి చేస్తూ ఎంతోమందికి మేలు చేసిన డాక్టర్ హేమ్రాజ్ సింగ్ కు వైద్యరత్న నేషనల్ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందు ముందు కూడా పేద ప్రజలకు మరింత సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు పరశురాములు, సెక్రటరీ శివకుమార్, జర్నలిస్టులు నరేష్, ఆనంద్, శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

- విద్యార్థుల న్యాయం కోసం పోరాటం కొనసాగుతుంది : NSUI మహేందర్

మిరుదొడ్డి,

జూలై 24 వుదయం

: NSUI తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యాదవాలి వెంకటస్వామి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం మిరుదొడ్డి మండల కేంద్రంలో సంపూర్ణంగా జరిగింది. NSUI మిరుదొడ్డి మండల అధ్యక్షులు వర్ధ మహేందర్ ఆధ్వర్యంలో పలు పాఠశాలలు, కళాశాలలను శాంతియుతంగా బంద్ చేయించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ ఘటన దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల సమస్యలను అణచివేయకుండా వారి గళాన్ని వినాలని, విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం NSUI నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బిడ ఎల్లం, రామకృష్ణ, ACM కుమార్, హరికృష్ణ, ప్రశాంత్, లిఖిత్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనంతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ఎందుకు ప్రారంభించడం లేదు?



- శిథిలావస్థలో బీసీ హాస్టళ్లు.. విద్యార్థుల ప్రాణాలకు ఎవరిది బాధ్యత?
- విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి: -సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి

గద్వాల,
జూలై 24 (వుదయం బ్యూరో)

కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనం ప్రారంభానికి నోచుకోకుండా మూతపడి ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి విమర్శించారు. శిథిలావస్థకు చేరుకున్న బీసీ బాలుర, బాలికల కళాశాల వసతి గృహాల్లో విద్యార్థులు ప్రాణాలను పణంగా పెట్టి జీవిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. నిర్మాణం పూర్తయిన నర్సింగ్ కళాశాలను తక్షణమే ప్రారంభించి, బీసీ వసతి గృహాలకు కొత్త భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు విద్యారంగ సమస్యలపై వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీపీఎం ఆధ్వర్యంలో జిల్లాలో 14 రోజుల పాటు నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో విద్యారంగంలో అనేక తీవ్రమైన సమస్యలు వెలుగులోకి వచ్చాయని వెంకటస్వామి తెలిపారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా జోగులాంబ గద్వాల జిల్లా విద్యారంగంలో తీవ్ర వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటోందన్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనాన్ని ప్రారంభించకుండా వదిలేయడం ప్రజాధనాన్ని వృథా చేయడమేనని విమర్శించారు. మరోవైపు బీసీ బాలుర, బాలికల వసతి గృహాలు శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ కొత్త భవనాల నిర్మాణంపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విద్యార్థుల భద్రతను పూర్తిగా విస్మరించినట్లేనన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే దానికి ప్రభుత్వం, సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మించాలని, బాలసదనం భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని, ప్రతి గురుకుల విద్యాసంస్థకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పీజీ కళాశాలలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని, మెడికల్ కళాశాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పాలిటెక్నిక్ కళాశాలలోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని, ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో ఉన్న ఈవీఎం నిల్వ కేంద్రాన్ని ప్రత్యామ్నాయ భవనాలకు తరలించాలని, అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని కోరారు.విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలను సమీకరించి దశలవారీ ఉద్యమాలు చేపడతామని వెంకటస్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు తిరుపతన్న, లక్ష్మన్న, మోషా, ఏ. రాముడు, మన్యం, అంజి, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

మాలల హక్కులను కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలి

మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గ మాలల సమావేశం మాల సోదరులతో మాలల సమావేశం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దుబాసి సంజీవ్ మాట్లాడుతూ మాల మాల ఉపకులాల హక్కులను కాలరాస్తున్న రోస్టర్ విధానాన్ని రద్దుకై డిమాండ్ చేస్తూ ఈనెల 27వ తేదీన సోమవారం నాడు రామాయంపేట శారద ఫంక్షన్ హాల్ లో నిర్వహించబోయే మాలల సమావేశానికి రామాయంపేట నిజాంపేట నార్సింగ్ చేగుంట శంకరంపేట మండలాల మాల బాంధవులు మాల సోదరులు ఈ సమావేశానికి హాజరై రోస్టర్ విధానం పైన అంశాలను తెలుసుకొని మన జాతి బిడ్డల కోసం మన జాతి ఉద్యోగాల కోసం మాట్లాడటం కొరకై సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేస్తారని పిలుపునిచ్చారు. నేటి రోజు నిజాంపేట మండలంలోని కల్వకుంట నార్లాపూర్ తిప్పనగుల్ల నందిగామ నిజాంపేట చల్మెడ నస్కల్ రాంపూర్ గ్రామాలలో నియోజకవర్గ మాలల సమావేశం కరపత్రాలను మాల పెద్దలకు మాల బాంధవులకు సంఘాలకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టంకరి లక్ష్మణ్, లక్ష్మీ నరసింహులు, రాగుల బాబు, నవీన్, చంద్రం, రంజిత్, మహేష్, బ్యాగరి చంద్రం, వార్డు సభ్యులు రాజేష్, బాల పోచయ్య, లచ్చయ్య, కుంచెన రాజు, స్వామి,నరేష్, లక్ష్మీ నర్సు, వీరేష్, నరేష్, లచ్చన్న, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు..

మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ ఆవరణలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను మండల టీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు.అలాగే మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సహకారంతో చిరు వ్యాపారస్తులకు గొడుగులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రంజిత్ గౌడ్, యూత్ అధ్యక్షులు మావురం రాజు, మాజీ ఎంపీపీ బిజ్జా సంపత్, మాజీ ఎంపీటీసీలు బాల్రెడ్డి వెంకటస్వామి, మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్, అబ్దుల్ అజీజ్, లచ్చపేట రాములు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, నాయినిలక్ష్మణ్, పంపరి నగేష్,శివకుమార్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మంగ్యా నాయక్ సుభాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో భూభారతి భూ రీ సర్వే గ్రామసభ..

మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో తాహసిల్దార్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న రమేష్, ఆధ్వర్యంలో భూ భారతి భూముల రీ సర్వే గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఏడి కిషన్, సహాయ పర్యవేక్షకులు ఎండి అజీముద్దీన్,హాజరై రీ సర్వే ప్రక్రియపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. భూముల రీ సర్వేను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూ సర్వే అనేది ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి జరిపించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలోని ప్రతి గ్రామంలో భూ సర్వే నిర్వహించి డిజిటల్ తెలంగాణగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తున్నారని తెలిపారు. భూ సమస్యలు ఉన్నటువంటి రైతులు వారి సమస్యలను అధికారులకు వివరించగా భూ సర్వే కార్యక్రమంలో మీ సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ చక్కటి అవకాశాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 100% పూర్తి చేసినందున బిఎల్ఓ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ ప్రీతి, ఉప సర్పంచ్ అంజి రెడ్డి, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు 60 మంది ఎంపిక

ఓవరాల్ ఛాంపియన్గా ట్రోఫీ అందుకున్న నిజామబాద్ క్లస్టర్

బిజినేపల్లి,
జూలై 24(వుదయం ప్రతినిధి) :

నవోదయ విద్యాలయాల 35వ రీజనల్ ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబర్చిన వివిధ క్లస్టర్లకు చెందిన 60 మంది బాల బాలికలను జాతీయ స్థాయి బోబో పోటీలకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ బి. పూర్ణిమ తెలిపారు. మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయ క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రీజనల్ ఖోఖో పోటీలు శుక్రవారం ముగిసాయి. అండర్ 14, 17, 19 బాల బాలికల విభాగాల ఫైనల్ పోటీల్లో అండర్ 14 బాలుర జట్టు విజయనగరం, బాలికల జట్టు మాండ్య విజయం సాధించగా రనర్స్ కాలబురగి, విజయనగరం జట్లు నిలిచాయి. అలాగే అండర్ 17 బాలుర జట్టు నిజామబాద్, బాలికల జట్టు కాలబురగి విజయం సాధించగా రెండవ స్థానంలో కాలబురగి, నిజామబాద్ జట్లు నిలిచాయి. అండర్ 19 విభాగం బాలుర జట్టు నిజామబాద్, బాలికల జట్టు విజయనగరం మొదటి స్థానంలో నిల వగా మాండ్య, కాలబురగి జట్లు ద్వితీయ స్థానంలో నిలిచి ట్రోఫీ అందుకున్నారు. రీజనల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్నాటక, తెలంగాణ, పుద వ చ్చేరిలోని 7 క్లస్టర్లకు చెందిన 468 మంది బాల బాలికలు పోటీల్లో పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన 60 మంది బాలబాలికలను జాతీయ స్థాయి బోబో పోటీలకు ముగ్గురు సభ్యులతో కూడిన సెలక్షన్ కమిటి ఎంపికై చేసినట్లు ఆమె తెలిపారు.టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నిజాంబాద్ క్లస్టర్కు ఓవరాల్ చాంపియన్షిప్ అందుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధారాణి, వ్యాయామ ఉపాధ్యాయులు రాధ, విజయ్. భాస్కరాచారి తదితరులు ఉన్నారు.

నీట్ లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలి

సిద్ధిపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి:
పూజల హరికృష్ణ, అత్తు ఇమామ్

సిద్ధిపేట,
జూలై 24 (వుదయం బ్యూరో)

నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని మరియు ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు.ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని, అగ్రనేత రాహుల్ గాంధీ గారి అక్రమ అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం సిద్ధిపేటలో విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా ఏకంగా 152 సార్లు పేపర్ లీకేజీలు జరిగాయని, ఇది మోదీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. నీట్ అక్రమాల వల్ల తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, తక్షణమే భారీ ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కోరారు. లీకేజీ ఘటనలపై ఇన్ని రోజులకు స్పందించి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులంటూ ప్రధాని మోదీ మోసపూరిత హామీలు ఇస్తున్నారని, ఆయన మాటలను దేశ ప్రజలు నమ్మే స్థితిలో లేరని విమర్శించారు. 'మోదీ హటావో దేశ్ కో బచావో' నినాదంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్తామని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాటాన్ని విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, డిసిసి మైనారిటీ చైర్మన్ రైస్ ఉద్దీన్ రషీద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పుల్కల్ మండలంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విస్తృత పర్యటన



కేజీబీవీ, పీహెచ్‌సీ తనిఖీ, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పరిశీలన

సంగారెడ్డి,
జూలై 24:--వుదయం

విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం కల్పించడానికి సంబంధిత అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ పుల్కల్ మండలంలో పర్యటించి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , బస్వాపూర్ పరిధిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించారు.ముందుగా బస్వాపూర్ పరిధిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన కలెక్టర్, నూతనంగా నిర్మించిన పి హెచ్ సి భవనాన్ని పరిశీలించారు. భవనాన్ని త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,త్వరగా మంత్రి చేత ప్రారంభించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు.నంతరం పుల్కల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పాఠశాల ఆవరణ, డార్మిటరీ, తరగతి గదులు, స్టోర్‌రూమ్, వంటశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల ఆవరణలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఈగలు, దోమలు పెరగకుండా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా పరిశుభ్రతను పాటిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు.విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని పాఠశాల నిర్వాహకులను ఆదేశించారు. 6వ తరగతి విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడిన కలెక్టర్, వారితో పాఠ్యాంశాలను చదివించి అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు నోట్‌బుక్‌లను అందజేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వారికి ఉద్బోధించారు. కలెక్టర్ వెంట ఆయా కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు, ఎం ఈ ఓ, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అ ధి కా రు లు , త ది త రు లు పాల్గొన్నారు.

జాతీయ పిలుపు మేరకు బిజినపల్లి మండల కేంద్రంలో భారత్ బంద్ విజయవంతం

- నీట్ అక్రమాలు, పేపర్ లీకేజీలు, విద్యార్థులపై పోలీసుల దాడులను ఖండిస్తూ విద్యార్థి సంఘాల

నిరసనబిజినపల్లి,
జూలై 24(వుదయం ప్రతినిధి) :

దేశవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ తదితర వామపక్ష విద్యార్థి సంఘాల జాతీయ పిలుపు మేరకు నిర్వహించిన భారత్ బంద్ నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో ఘనంగా విజయవంతమైంది. విద్యార్థి నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, దేశంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధానాలను విద్యార్థి సంఘాలు ఎన్నటికీ సహించబోవని అన్నారు. నీట్ పరీక్షలలో చోటుచేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఘటనలని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థి, యువజన సంఘాలు నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం, నాయకులను బలవంతంగా చెదరగొట్టడం, పలువురిని అదుపులోకి తీసుకోవడం, విద్యార్థులపై బలప్రయోగానికి దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. ప్రశ్నించే విద్యార్థుల గొంతును అణచివేయాలని చేసే ప్రయత్నాలను దేశ ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం ఎంతమాత్రం సమంజసం కాదని అన్నారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన, సమాన విద్య అందించేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య హక్కును పరిరక్షించేందుకు అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సంతోష్, ప్రభు, చెన్నకేశవ, అరవింద్, మధు, సందీప్, శివశంకర్, నందు మరియు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పోటో: పాలెం కళాశాలలో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ వైఖరిని వివరిస్తున్న ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలను ప్రోత్సహించాలి

విద్యార్థులకు ఆగస్టు నెలాఖరులోగా ఏకరూప దుస్తులు అందించాలి
జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి,
జూలై 24:.-వుదయం

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగు వైపు మళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టించి ఆగస్టు నెలాఖరులోగా అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఏకరూప దుస్తుల పంపిణీ, ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం పరిస్థితులు, ఖరీఫ్ పంటల సాగు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులను ఆగస్టు నెలాఖరులోగా అందజేయాలని సూచించారు. అలాగే ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు మండలాల వారీగా విత్తన మేళాలను నిర్వహించి రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు యూనిఫాంల కుట్టింపునకు అవసరమైన వస్త్రాలు, ఇతర సామగ్రిని సకాలంలో అందజేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏకరూప దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య, అవసరమైన యూనిఫాంల వివరాలను అధికారులతో చర్చించారు. జిల్లాలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి పంటలు,ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. క్రాప్ డైవర్సిఫికేషన్‌కు అవసరమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి, రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి: ఎంఈఓ ఇందిర ప్రియా

తాండూర్

పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడమే ప్రధాన లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) ఇందిర ప్రియా పిలుపునిచ్చారు. చంద్రవంచ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను ఆమె శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, హాజరు పట్టికలు, బోధనా పద్ధతులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు కీలక సూచనలు చేశారు.ముఖ్యమైన అంశాలు, సూచనలు నాణ్యమైన విద్య: ప్రాథమిక దశలోనే పిల్లలకు పునాది గట్టిగా ఉండేలా సులభమైన, సమర్థవంతమైన పద్ధతుల్లో బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులు నిబద్ధత, క్రమశిక్షణ అలవాటు చేసుకొని, బాగా చదువుకొని తల్లిదండ్రులకు,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.బాధ్యతాయుతమైన పౌరులుగా రూపుదిద్దాలి:కేవలం పుస్తకాల జ్ఞానమే కాకుండా, నైతిక విలువలను కూడా నేర్పిస్తూ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.సమాజ అభివృద్ధి విద్యావ్యవస్థపైనే ఆధారపడి ఉంటుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేసి పాఠశాల పురోగతికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై పాల్ రెడ్డి , సుభాష్ సి ఆర్ పి పాల్గొన్నారు.